


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 143 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం - 14 జులై - 2026 | వెల రూ. 5 /-

## షాబాద్ ఆరు మర్డర్ల కేసు నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య..?

- కొత్తూరు మండలం పెంజర్లలో మృతదేహం లభ్యం
- మృతదేహం పక్కనే పాయిజన్ బాటిల్
- ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణ
- స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు
- మృతదేహం సమీపంలో విషం బాటిల్ లభ్యం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లాలో తన భార్య, ఇద్దరు పిల్లలతో సహా ఆరుగురిని అత్యంత కిరాతకంగా హతమార్చి, రెండు రోజులుగా పరారీలో ఉన్న నిందితుడు రాజ్ కుమార్ (29) సోమవారం శవమై కనిపించాడు. హైదరాబాద్ శివారులోని కొత్తూరు మండలం, పెంజర్ల వద్ద ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌లో అతని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ గ్రామం అతని మేనమామ స్వగ్రామంగా తెలుస్తోంది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఇతర ఉన్నతాధికారులు మృతుడిని రాజ్ కుమార్‌గా నిర్ధారించారు. మృతదేహం సమీపంలో విషం సీసా లభించడంతో అతను ...

2




# తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యం

## కేంద్రం వద్ద పెండింగ్ అంశాలపై ఎంపీలతో సీఎం కీలక భేటీ

- కేంద్ర అనుమతులు, నిధుల సాధనే లక్ష్యంగా పార్లమెంట్ వేదికగా కలిసికట్టుగా పోరాడాలని ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు
- హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు పనుల వేగవంతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- తుంగభద్ర పూడికతీత, గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం ద్వారా తెలంగాణ వాటా జలాల సాధనకు చొరవ చూపాలని విజ్ఞప్తి
- ఢిల్లీలో ఎంపీలకు అవసరమైన సమాచార సమన్వయం కోసం ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ నియామకం

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నీటి పారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో..

2




## ఇక హర్మ్యూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

### కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్

- హర్మ్యూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ
- ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి
- జలసంధి భద్రతకు ఇతర దేశాలు డబ్బు చెల్లించాలని డిమాండ్



**నేటి శుభోదయ, డెస్క్ :** అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేం హర్మ్యూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు...

2



## వియత్నాం బోటు ప్రమాదం

### 15 మంది భారతీయుల మృతదేహాలు ముంబైకి తరలింపు

- వియత్నాం బోటు ప్రమాదంలో 15 మంది భారతీయుల మృతి
- సోమవారం సాయంత్రం ముంబైకి చేరుకోనున్న ప్రత్యేక విమానం
- బాధ్యుడిగా బోటు కెప్టెన్‌ను అరెస్ట్ చేసిన వియత్నాం పోలీసులు
- గాయపడిన మరో భారతీయుడికి ఆసుపత్రిలో చికిత్స..
- విజయవంతమైన వైద్య ప్రక్రియ
- మృతుల్లో ఏపీ (3), తెలంగాణ, తమిళనాడు, కేరళ వాసులు

2

### నన్ను బాగా వాడుకుని, తప్పుడు కేసు పెట్టారు..

# అందుకే చంపుతున్నా!

### - సెల్ఫీ వీడియోలో రాజ్ కుమార్

- షాబాద్ సామూహిక హత్యల ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ మృతి
- విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల అనుమానం
- హత్యలకు ముందు రికార్డ్ చేసిన సంచలన సెల్ఫీ వీడియో వెలుగులోకి
- మోసం, ఆర్థిక నష్టమే దారుణానికి కారణమని వీడియోలో వెల్లడి
- భార్యాపిల్లలతో సహా మొత్తం ఆరుగురిని హత్య చేసిన రాజ్ కుమార్



**నేటి శుభోదయ, డెస్క్ :** తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు బి. రాజ్ కుమార్ (35) సోమవారం శవమై తేలిన సంగతి తెలిసిందే. కొత్తూరు మండలం, పెంజర్ల గ్రామ శివార్లలోని ఓ వెంచర్ వద్ద అతని మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతదేహం వద్ద విషం బాటిల్ లభ్యం కావడంతో, అతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనతో ఈ కేసు విషాదాంతంగా ముగిసింది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అత్యంత కీలకమైన ఆధారం లభించింది. రాజ్ కుమార్ మృతదేహం వద్ద స్వాధీనం చేసుకున్న అతని మొబైల్ ఫోన్‌లో ఒక సెల్ఫీ వీడియోను గుర్తించారు. హత్యలకు పాల్పడటానికి ఒకరోజు ముందు, అంటే జులై 10వ తేదీ సాయంత్రం 4:55 గంటలకు.....

2

## 'సింగరేణి భరోసా యాత్ర'

### - ప్రారంభించిన తెలంగాణ బీజేపీ



- తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం
- కిషన్ రెడ్డి, రాంచందర్ రావు సహా పలువురు నేతలతో 2 రోజుల యాత్రకు శ్రీకారం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపణ
- మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని వెల్లడి

2

## రెసొనెన్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలంటే అధికారుల గుండెల్లో రైలు పరుగులు

- ఇదేమి సోద్యం బోర్డు లేదు, అసంపూర్తిగా బిల్డింగ్ పనులు.
- గుట్టుచప్పుడు కాకుండా కళాశాల నడిపిస్తున్న సిబ్బందిపై చర్యలు ఏవి.?
- తల్లిదండ్రులకు కుచ్చుటోపీ పెడుతున్న రెసొనెన్స్ కళాశాల సిబ్బంది.
- ఫోన్లో స్పందించని డిఐఈవో జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన.




**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రెసొనెన్స్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రుల విద్యార్థులకు కుచ్చుటోపి పెడుతున్న యాజమాన్యం.ఈ కళాశాలకు బిల్డింగ్ అనుమతులే కాదు కదా విద్యాశాఖ ఇంటర్ బోర్డ్ నుండి కూడా ఎలాంటి సరైన అనుమతులు లేకుండానే లక్షల్లో ఫీజులు దండుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలోనే పాఠ్యపుస్తకలను....

2

## హైదరాబాద్‌లో కలకలం.. రోడ్డుపై 500 ఓటర్ కార్డులు!



- హైదరాబాద్ శివార్లలో 500కు పైగా ఓటర్ కార్డుల గుర్తింపు
- జల్‌పల్లి రోడ్డుపై ఓ బ్యాగులో వదిలివేసిన వైనం
- చాలా వరకు కార్డులు చాంద్రాయణగుట్ట నియోజకవర్గానివేనని నిర్ధారణ
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం, విచారణకు డిమాండ్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో 500కు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు రోడ్డుపై పడి ఉండటం వెలుగులోకి వచ్చింది. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జల్‌పల్లి ఫారెస్ట్ పార్క్ సమీపంలో, జల్‌పల్లి రోడ్డుపై ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. రోడ్డుపై అనుమానాస్పదంగా పడి ఉన్న బ్యాగును గమనించిన కొందరు స్థానికులు, మీడియాకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఆ బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. విచారణ ప్రారంభించగా, అందులో లభించిన ఓటర్ కార్డులు అధికంగా చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందినవిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్కిల్ ప్లస్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

### యువత నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు పొందాలి : మంత్రి

**వరంగల్, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.వరంగల్ నగరంలోని దేశాయిపేట నందు సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దేశ్‌పాండే ఫౌండేషన్, దాతల సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్కిల్ ప్లస్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, దాతలు ఎన్.సి. మూర్తి, జీవన్ మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ జి. పోశయ్య, మాజీ ప్రిన్సిపాల్ ఎ. ధర్మారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి కొండా సురేఖకు కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. అనంతరం చంద్రకాంతయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించగా, అతిథులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. యువత నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం దేశ్‌పాండే ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన స్కిల్ ప్లస్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి పరిశీలించారు. తదుపరి జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ జి. పోశయ్య, మాజీ ప్రిన్సిపాల్ ఎ.ధర్మారెడ్డి, దాత ఎన్.సి. మూర్తి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మంత్రి కొండా సురేఖ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దాత ఎన్.సి. మూర్తి మాట్లాడుతూ, ఈ కళాశాలలో చదివి విదేశాల్లో స్థిరపడిన తమలాంటి పూర్వ విద్యార్థులు తమ స్వస్థల అభివృద్ధికి చేయూతనివ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. దాత జీవన్ మూర్తి మాట్లాడుతూ, సమాజానికి తిరిగి సేవ చేయగలగడం గొప్ప అవకాశమన్నారు. యువత నిరుద్యోగంతో బాధపడకుండా, కంప్యూటర్ నైపుణ్యాలు సాధించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో దేశ్‌పాండే ఫౌండేషన్ ద్వారా ఈ స్కిల్ ప్లస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చివరగా అతిథులు, దాతలను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు






## ఇక హర్మూజ్ జలసంధిని
# మేమే నడిపిస్తాం..
### కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్

**మొదటిపేజీ తరువాయి..** మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. "మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం" అని వివరించారు. ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. "ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. "మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

# వియత్నాం బోటు ప్రమాదం
### 15 మంది భారతీయుల మృతదేహాలు ముంబైకి తరలింపు

**మొదటిపేజీ తరువాయి..** వియత్నాంలోని ఫుక్వోక్ ద్వీపం సమీపంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో మరణించిన 15 మంది భారతీయుల మృతదేహాలను స్వదేశానికి తరలిస్తున్నారు. హో చి మిన్ సిటీ నుంచి వియత్నాం ఎయిర్‌లైన్స్ విమానంలో వారి మృతదేహాలు సోమవారం సాయంత్రానికి ముంబై చేరుకుంటాయని హనోయిలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. ముంబైకి చేరుకున్న తర్వాత మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు పంపేందుకు ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. మృతుల్లో అత్యధికంగా తమిళనాడుకు చెందిన 17 మంది ఉండగా, మిగిలిన వారు ఆంధ్రప్రదేశ్ (3), తెలంగాణ, కేరళ రాష్ట్రాల వారని ప్రాథమిక సమాచారం. ఈ ప్రమాదంలో గాయపడి ఫుక్వోక్‌లో చికిత్స పొందుతున్న మరో భారతీయ పౌరుడికి ఆదివారం సాయంత్రం వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. మెరుగైన చికిత్స కోసం అతడిని సోమవారం హో చి మిన్ సిటీలోని ఆసుపత్రికి తరలించారు. అతడి కుటుంబ సభ్యులు కూడా వియత్నాం చేరుకున్నారు. మరోవైపు, ఈ దుర్ఘటనకు సంబంధించి వియత్నాం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బోటు కెప్టెన్ న్గుయెన్ హాంగ్ హై (57)ని ఆదివారం అదుపులోకి తీసుకుని క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించారు. ప్రమాద సమయంలో బోటులో మొత్తం 32 మంది భారతీయ పర్యాటకులు ఉన్నట్లు తెలిసింది. ఈ క్లిష్ట సమయంలో సహకరించిన వియత్నాం అధికారులకు భారత రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది.

# షాబాద్ ఆరు మర్డర్ల కేసు నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య..?

**మొదటిపేజీ తరువాయి..**
ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, దర్యాప్తు చేపట్టారు. జూలై 10వ తేదీ రాత్రి షాబాద్ మండలంలో రాజ్ కుమార్ ఈ దారుణ హత్యలకు పాల్పడ్డాడు. తనపై పోక్సో కేసు పెట్టిన 17 ఏళ్ల బాలిక, ఆమె తల్లి, నాయనమ్మతో పాటు తన భార్య సరిత, ఇద్దరు కుమారులను కత్తితో పొడిచి, గొంతు కోసి చంపాడు. ఈ హత్యలు చేసిన తర్వాత తన తండ్రికి ఫోన్ చేసి, విషయం చెప్పి తాను కూడా చనిపోతున్నట్లు తెలిపాడు. పోక్సో కేసు పెట్టిన కక్షతోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో గత నెలలోనే అతనికి యాంటిసిపేటరీ బెయిల్ లభించింది. హత్యల తర్వాత రాజ్ కుమార్ కోసం పోలీసులు భారీ గాలింపు చేపట్టి, అతని ఆచూకీ తెలిపిన వారికి రూ. 2 లక్షల రివార్డు కూడా ప్రకటించారు. కాగా, నిందితుడి నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యం వహించారని బాధితుల కుటుంబం ఆరోపించడంతో పోక్సో కేసు దర్యాప్తు అధికారి అయిన షాబాద్ ఎస్సై టి. రమేశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు..

### నన్ను బాగా వాడుకుని, తప్పుడు కేసు పెట్టారు..
# అందుకే చంపుతున్నా!
### - సెల్ఫీ వీడియోలో రాజ్ కుమార్

**మొదటిపేజీ తరువాయి..**
ఈ వీడియోను రికార్డ్ చేసినట్లు తేలింది. తాను నమ్మిన వాళ్లే తనను మోసం చేశారని, ముఖ్యంగా పోక్సో కేసుకు కారణమైన అమ్మాయి కుటుంబం తనను ఆర్థికంగా నిండా ముంచిందని వీడియోలో రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. వారు తనను ఆర్థికంగా వాడుకున్నారని ఆరోపించాడు. తన సంపాదనలో సగం వారికే ఇచ్చానని, వారి వల్ల అప్పుల పాలై ఆస్తులు కోల్పోయానని, తన పిల్లల భవిష్యత్తు నాశనమైందని వాపోయాడు. తనపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని, ఈ ద్రోహానికి ప్రతీకారంగానే ఈ హత్యలకు పాల్పడుతున్నానని పేర్కొన్నాడు. పోక్సో కేసులో ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన రాజ్ కుమార్, జులై 10న అర్ధరాత్రి దారుణానికి ఒడిగట్టిన విషయం తెలిసిందే. తనపై పోక్సో కేసు పెట్టిన 17 ఏళ్ల బాలిక, ఆమె తల్లి, నాయనమ్మతో పాటు తన సొంత భార్య, ఇద్దరు కుమారులను కూడా కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. షాబాద్ మండలంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తర్వాత పరారీలో ఉన్న రాజ్ కుమార్ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆధ్వర్యంలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులు భారీ గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, జీపీఎస్ సిగ్నళ్ల ఆధారంగా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. మరోవైపు, ఈ కేసులో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలపై ఓ సబ్-ఇన్‌స్పెక్టర్‌తో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రస్తుతం రాజ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అతని మృతిపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యలకు ముందు రికార్డ్ చేసిన సెల్ఫీ వీడియోను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ వీడియో ఈ కేసులో నిందితుడి మానసిక స్థితిని, నేరానికి దారితీసిన కారణాలను స్పష్టం చేసే కీలక సాక్ష్యంగా మారనుంది.

# రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధి
### - ఎంపీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

**మొదటిపేజీ తరువాయి..**
కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఇచ్చారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ జనాభాలో 10 శాతం జనాభా ఆరు మహా నగరాల్లో హైదరాబాద్ ఉందని, ఈ నగరాలు 25 శాతం జీడీపీ కలిగి ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు కోసం కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అవసరమని, ఎంపీలు ఈ విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని కలిసి ఐఐఎం మంజూరుకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-I స్వాధీనం, మెట్రో ఫేజ్-II విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చల సరళిని ఎంపీలకు వివరించారు. ఇందుకు సంబంధించి SBI-CAPS ని కన్సల్టెంట్‌గా నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఆ ప్రక్రియ త్వరగా ముందుకు సాగేలా చూడాలని కోరారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్ కి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో 95 శాతం భూ సేకరణ పూర్తయిందని, ఆ పనుల ప్రారంభానికి, దక్షిణ భాగం ఆర్‌ఆర్‌ఆర్ భూ సేకరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలపాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో కూడా ఎంపీలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. మూసీ పునరుజ్జీవనం పనుల్లో మొదటి దశ టెండర్ల దశకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పనులను అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద తీసుకునే విషయంలో కేంద్ర అప్రూవల్ లెటర్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఎంపీలు ఈ విషయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ని కలిసి విజ్ఞప్తి చేయాలని సూచించారు. అంతరాష్ట్ర నదీ జలాల విషయమై ఇటీవల కర్ణాటకలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఏపీ, కర్ణాటక ముఖ్యమంత్రులతో చర్చించిన అంశాలను ఎంపీలకు వివరించారు. తుంగభద్ర నుంచి తెలంగాణకు 15.09 టీఎంసీల నీరు రావలసి ఉన్నా పూడికతో 5 టీఎంసీలకు మించి రావడం లేదన్నారు. డ్యామ్‌తో పాటు కాలువల్లో పూడిక తొలగింపునకు ఏపీ, కర్ణాటక సహకరించేలా ఒప్పించాలని కేంద్ర మంత్రిని కోరామని, ఈ విషయంపై ఎంపీలు కేంద్ర మంత్రిని కలసి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. నదుల అనుసంధానంలో గోదావరి నుంచి నాగార్జున సాగర్‌కు నీళ్లు తీసుకునే విషయంలో ఛత్తీస్‌గఢ్‌ను ఒప్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరిలో ఛత్తీస్‌గఢ్‌కు 300 టీఎంసీల వాటా ఉందని, వాటిని ఛత్తీస్‌గఢ్ వాడుకోవడం లేదన్నారు. భవిష్యత్‌లో 160 టీఎంసీలు వాడుకున్నా 143 టీఎంసీలు మిగులు ఉంటాయన్నారు. అందులో తెలంగాణకు 43 టీఎంసీలు లభించే అవకాశం ఉందన్నారు. గోదావరి నుంచి ఏపీ ప్రాంతం మీదుగా తమిళనాడు, కర్ణాటక, కేరళకు నీరు తీసుకెళ్లే గోదావరి-కావేరి అనుసంధానం ఉందన్నారు. ఈ విషయంలో ఎంపీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇక్కడ నీళ్లు ఛత్తీస్‌గఢ్ వి అయితే నిధులు కేంద్రానివని, ఆ రెండింటిని తెలంగాణకు అనుకూలంగా సాధించాలని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు ఏపీ నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ) ఇవ్వాల్సి ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ విషయంపైనా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి తో చర్చించామన్నారు. వారు సూత్రప్రాయంగా అంగీకరించారని, ఎన్‌వోసీలు వస్తే వాటికి ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించి 150-151 అడుగుల్లో నిర్మించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో భేటీ అవుదామని ఎంపీలకు సూచించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబయిలకు వెళ్లే బుల్లెట్ రైళ్లకు సంబంధించి ఎలైన్‌మెంట్లు కొలిక్కివచ్చాయని సమావేశంలో వివరించారు. ఆదిలాబాద్ డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేశామని తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టుల్లో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్), ఎయిర్ కార్గోలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని, ఈవిషయంపైనా ఎంపీలు దృష్టిసారించాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఎంపీలకు అవసరమైన సమాచారం అందించడానికి ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్ కు ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌ను నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. పెండింగ్ అంశాలకు సంబంధించి ఏ సమాచారం కావాలన్నాఆయన దగ్గర నుంచి తీసుకోవచ్చని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఎంపీల కన్వీనర్ డాక్టర్ మల్లు రవికి సీఎం సూచించారు. సమావేశంలో ఎంపీలు పలు అంశాలను ప్రస్తావించారు.

# 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

**మొదటిపేజీ తరువాయి..**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

## రెసొనెన్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలంటే అధికారుల గుండెల్లో రైలు పరుగులు



రెసోనెన్స్ కళాశాల భవనం కింద వ్యాపారసముదయాలు



అసంపూర్తిగా ఉన్న కళాశాల లోపల దృశ్యం

**మొదటిపేజీ తరువాయి. .** విక్రయిస్తున్నారు. ఈ కళాశాలపై విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యా శాఖకు ఫిర్యాదు చేసిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనక డుగు వేస్తున్నారు. జిల్లా డిఐఇఓకు ఫిర్యాదు చేసేందుకు చేరవాణిలో సంప్రదించగా ఫోన్ ఎత్తి సమా ధానం చెప్పిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. రెసోనెన్స్ కళాశాల యాజమాన్యంతో డిఐఈఓ కు మ్మక్కయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడు తూ లక్షల్లో ఫీజులు దోచుకుంటూ న్నారని బహి రంగ ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదులకు స్పం దించకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీ వితాల్లో చెలగాటమాడుతున్న డిఐఈఓపై జిల్లా కలె క్టర్ తక్షణమే స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిమాండ్ చేస్తున్నారు

# ప్రియాంక గాంధీ ఎక్కడ..?
### - వయనాడ్ దుర్ఘటన నేపథ్యంలో బీజేపీ విమర్శలు




**నేటి శుభోదయ, వయనాడ్ :** కేరళలోని వయనాడ్ జిల్లాలో ఇటీవల కొండచరియలు విరిగిపడ్డ నేపథ్యంలో స్థానిక ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రమాదం జరిగిన తర్వాత ఆమె ఇప్పటివరకు బాధిత ప్రాంతాన్ని సందర్శించ లేదని ఆరోపించింది. మృతుల కుటుంబాలను కూడా పరామర్శించలేదని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ అన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తప్ప బాధితులకు ఆమె ఏమాత్రం అండగా నిలవలేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు వయనాడ్ కేవలం రాజకీయ పావుగా మారిందని కేశవన్ వ్యాఖ్యానించారు. గతంలో ఎంపీగా ఉన్న రాహుల్ గాంధీ కూడా నియోజక వర్గంపై పెద్దగా దృష్టి పెట్టలేదన్నారు. రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి వయనాడ్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు అదే రాజకీయ శైలి ప్రియాంక గాంధీ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. జులై 7న వయనాడ్ జిల్లా అనక్కంపోయిల్-మెప్పాడి ట్విన్ ట్యూబ్ టన్నెల్ ప్రాజెక్టు పనులు జరుగుతున్న కల్లాడి ప్రాంతంలో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారి కోసం ఐదు రోజుల పాటు గాలింపు చర్యలు కొనసాగాయి. చివరగా విక్రమ్ రాణా మృతదేహాన్ని ఆదివారం సహాయక బృందాలు వెలికితీశాయి. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. చివరి మృతదేహం లభించడంతో ప్రమాద స్థలంలో కొనసాగుతున్న గాలింపు, సహాయక చర్యలను అధికారులు ముగించారు. ఈ ఆపరేషన్‌లో జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ), అగ్నిమాపక శాఖ, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు, అటవీ శాఖ సిబ్బంది, యువజన స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. ఈ ఘటనపై రాజకీయ విమర్శలు కొనసాగుతున్నప్పటికీ, బాధిత కుటుంబాలకు సాయం అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు.కొత్తగూడెం పరిధిలోని 66 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారా, ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి స్వీకరిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.బీఎల్‌వోలు సేకరించిన ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆపరేటర్లు అత్యంత అప్రమత్తంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. డిజిటలైజేషన్‌లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.ఓటర్లకు ఫారాలు పూరించే విధానంపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఇంటి వద్ద అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి వారికి ఫారాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బీఎల్‌వోలు తమకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సంబంధిత బీఎల్‌వో సూపర్వైజర్లకు వెంటనే తెలియజేసి, ఫారాల పంపిణీ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ పుల్లయ్య మాట్లాడుతూ, కొత్తగూడెం పరిధిలో 66



పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటి పర్యవేక్షణకు ఏడుగురు బీఎల్‌వో సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

## ఎస్సై రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్కోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

**నిజామాబాద్, నేటి శుభోదయ :** గడ్కోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం మండల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) రామకృష్ణ గారిని పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలు, శాంతిభద్రతల పరిరక్షణ మరియు అభివృద్ధి అంశాలపై ఎస్సై గారితో కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, యువత తప్పుదోవ పట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్సైని కోరారు. ఇందుకు స్పందించిన ఎస్సై రామకృష్ణ గారు... గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ అభివృద్ధికి, ప్రశాంత వాతావరణానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎస్సైని కలిసిన వారిలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సంతోష్ రెడ్డి, భూషణ్ రెడ్డి, నరికి రాములు, వెంకన్న, మాజీ సర్పంచ్ పోషన్న, మరియు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ అవగాహన సదస్సు

**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని చీమనపల్లి మరియు గడుకోల్ గ్రామ రైతు వేదికలలో నేడు జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ శాఖ అధికారి & జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయంలో పంటల వైవిధ్యీకరణకు ఆయిల్ పామ్ సాగు ఒక మంచి ప్రత్యామ్నాయమని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టురిశ్రమ శాఖా అధికారి శ్రీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వీరాస్వామి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ADA) కృష్ణ , హార్టికల్చర్ ఆఫీసర్ జిట్టా రోహిత్ , మండల వ్యవసాయ అధికారి (MAO) నర్సయ్య ,ఎమ్ ఆర్ ఓ ఎంపీడీఓ , సంబంధిత ఉద్యాన మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు మరియు ప్రీయూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి శ్రీ సాయి కిరణ్ పాల్గొన్నారు.సదస్సులో ఆయిల్ పామ్ పంట సాగు విధానం, భూసిద్ధం, నాటే విధానం, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, చీడపీడలు మరియు వ్యాధుల నివారణ, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సబ్సిడీలు, కంపెనీ ద్వారా అందించబడే సాంకేతిక సహాయం మరియు మార్కెటింగ్ సౌకర్యాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన&పట్టు పరిశ్రమ శాఖ గారు మాట్లాడుతూ, సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యానశాఖను సంప్రదించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. పంట సాగు చేసి అదర్శంగా నిలుస్తున్న రైతులను సన్మానించడం జరిగింది. పందిమడుగు గ్రామవాసులు శ్రీ జరుపుల గోవిందు IRS ( Rtd) నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గారు 5 ఎకరం పొలంలో ఆయిల్ ఫార్మ్ చేసినందుకు సన్మానము చేశారు మరియు చుట్టు ఉన్న గ్రామాలు చిమన్ పల్లి, జినిగ్యాల, తాతేపల్లి మరియు దూపియా తండా గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



## పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాల సిరికొండలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

**నిజామాబాద్, నేటి శుభోదయ :** సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల వైద్యాధికారి డా. అరవింద్ మరియు ప్రణవి గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ (Albendazole) మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. అరవింద్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల సమస్య కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాల్గొని ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. అలాగే చేతులు శుభ్రంగా కడుక్కోవడం,గోర్లు చిన్నగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, మరుగుదొడ్లను ఉపయోగించడం వంటి మంచి అలవాట్లను పాటించాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. పిల్లలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పాఠశాల విద్యతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మండల వైద్య శాఖ అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య బృందం ఆధ్వర్యంలో పాఠశాల&కళాశాల విద్యార్థులందరికీ స్వయంగా మాత్రలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి,మండల వైద్యాధికారి అరవింద్,డాక్టర్ ప్రణవి,సూపర్వైజర్ నిర్మల,PHL సుజాత,ANM స్వరూప,ఆశా వర్కర్లు శ్వేత,స్వరూప, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బిఎల్ఓకు పత్రాలు అందజేసిన ఎమ్మార్పీఎస్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామం లో ఎస్ ఐ ఆర్ (SIR) ప్రక్రియలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నక్క రాజేందర్ మరియు ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కుందేళ్ళ శ్రీనివాస్ తమకు సంబంధించిన పత్రాలను సంబంధిత బూత్ స్థాయి అధికారి (BLO) కి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పత్రాలను సరిచూసుకోవాలని, అర్హులైన వారందరూ ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పత్రాల పరిశీలన పారదర్శకంగా జరగాలని, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,బకారం సంతోష్,బకారం గంగారెడ్డి వెంకన్న, సూర రాజు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి స్లాబ్ పనుల ప్రారంభం

**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలం పోమాల్‌పల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సోమవారం భవన నిర్మాణంలో కీలకమైన స్లాబ్ పనులను సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ భూపాల్ రెడ్డి వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ భవన నిర్మాణం ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు సంఘాల నిర్వహణ, స్వయం ఉపాధి శిక్షణలు, అవగాహన కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి భవనాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోందన్నారు. మహిళలు సంఘటితంగా ఎదిగి కుటుంబాలతో పాటు గ్రామాభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. గ్రామంలో అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిదురం జంగయ్య యాదవ్, దాసరి నర్సింహ, నిదురం రోషయ్య యాదవ్, నిదురం చెన్నయ్య యాదవ్, యువకుడు పోలేపోగు శ్రీకాంత్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. మహిళల సాధికారత దిశగా ఈ భవనం పోమాల్‌పల్లి గ్రామానికి ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలవనుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## దస్తవేజులు తప్పి పోయాయి, దొరికితే సమాచారం ఇవ్వండి.



**గజ్వేల్, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం ఆర్అండ్ఆర్ కాలనీ, వేములఘాట్ గ్రామానికి చెందిన బట్టు ప్రదీప్, తండ్రి: మల్లేష్ కు సంబంధించిన అసలు భూమి దస్తావేజులు ఎక్కడో తప్పిపోయాయి. సర్వే నంబర్: 560/1ప్లాట్ నంబర్: 1127దస్తావేజు నంబర్: 3053 / 2023స్థలం విస్తీర్ణం: 250 చదరపు గజాలుపై వివరాలు గల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఇటీవల ఎక్కడో పొరపాటున జారిపోయాయి/తప్పిపోయాయి. ఎవరికైనా ఈ పత్రాలు దొరికినట్లయితే, మానవతా దృక్పథంతో కింద పేర్కొన్న మొబైల్ నంబరుకు సమాచారం అందించి, అందజేయాల్సిందిగా ప్రార్థన. పత్రాలు తెచ్చిచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్ : 7993842106 బట్టు ప్రదీప్.

## 50 శాతానికి అన్ క్లెయిమ్ పార్సిళ్ళు

**-డీఎం రవీంధర్ -జూలై 15వ తేదీన వేలం**

**సికింద్రాబాద్, నేటి శుభోదయ :** రాణీగంజ్ డిపోలో కార్గో పర్సిల్స్ సర్వీస్ లో 50 శాతానికి అన్ క్లెయిమ్ (క్లెయిమ్ చేయని) పార్సిళ్లను వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ రాణిగంజ్ డిపో మేనేజర్ రవీంధర్ ఓ ప్రకటనలో తెలిపారు. 1-1-2026 నుండి 31-5-2026 వరకు గడువు ముగిసినప్పటికీ ఎవరూ తీసుకోని పార్సిళ్లను ఈ వేలంలో అమ్మనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం (15/7/2026) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాణీగంజ్ డిపో ఆవరణలో ఈ వేలం ఉంటుందని, ఈ వేలంలో ఎలక్ట్రికల్ సామాగ్రి, జర్నల్స్, ఆటోమొబైల్ వస్తువులు ఉన్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ వేలం పాటలో పాలొనడానికి ఆసక్తి ఉన్నవారు వేలం జరిగే తేదీ, సమయానికి రాణిగంజ్ డిపోకు చేరుకోవాలని కోరారు.

## అయోధ్య రామాలయంలో దొంగతనంపై సీబీఐ విచారణ జరపాలి.



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** అయోధ్యలోని శ్రీరామ మందిరంలో దొంగతనం జరగడంపై తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు (వీహెచ్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే స్పందించి, సమగ్ర విచారణను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ దొంగతనం ఘటనను నిరసిస్తూ భద్రాచలంలో వీహెచ్ మౌన దీక్ష చేపట్టారు. సుమారు 30 నిమిషాల పాటు సాగిన ఈ దీక్ష ద్వారా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు.దీక్ష అనంతరం వీహెచ్ మాట్లాడుతూ..దేశంలోనే అత్యంత పవిత్రమైన అయోధ్య రాముడి గుడిలోనే దొంగతనాలు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి భారీ భద్రత ఉండే ఆలయంలో దొంగతనం జరగడం వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకోవాలని, ఇందుకోసం నిష్పక్షపాతంగా సీబీఐ విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

## రైతన్నకు రూ.5 భోజనం..
### త్వరలో అల్పాహార పథకం
**-ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్**



**వికారాబాద్, నేటి శుభోదయ :** దేశ ప్రజల కడుపు నింపే రైతన్న ఆకలి తీర్చడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో, హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో రైతులకు రూ.5కే మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డును సందర్శించిన చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ పి. మల్లేశం రైతులకు స్వయంగా భోజనం వడ్డించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. పాలకవర్గం ఏర్పాటైన వెంటనే నిర్వహించిన తొలి సమావేశంలో ప్రతి సోమవారం, గురువారం రైతులకు రూ.5 భోజన కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానించినట్లు వెల్లడించారు.రైతులకు సేవ చేయడం తమ పాలకవర్గానికి గౌరవకరమైన బాధ్యతగా భావిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. త్వరలో గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో రైతు బజార్ బీట్లలో రైతులకు అల్పాహారం (టిఫిన్) అందించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వట్టం నర్సిములు, విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరూ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలిమినేడు ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్ సూచించారు.జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎలిమినేడు ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు కలిసి నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నులి పురుగుల నివారణ వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పోషకాహారం శరీరానికి సక్రమంగా అందుతుందని, ప్రతి అర్హత కలిగిన విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలను తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
**-జిల్లా అధ్యక్షుడు రాంచందర్**



**వికారాబాద్ , నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి. రాంచందర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఎండనక, వాననక ప్రజల కోసం పనిచేస్తూ, తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన జర్నలిస్టుల సంక్షేమం మాత్రం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ప్రభుత్వాల విధానాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదని, కార్మిక హక్కులు క్రమంగా దెబ్బతింటున్నాయని అన్నారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, అక్రిడిటేషన్ కమిటీల్లో అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి ఎండి షఫీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందజేసి, వాటికి సంబంధించిన కంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వమే భరించాలని కోరారు. గత నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇండ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళా జర్నలిస్టులకు రాత్రి వేళల్లో సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు ఉచిత ఆర్టీసీ మరియు మెట్రో పాసులు ఇవ్వాలని కోరారు. కరోనా కాలానికి ముందు అమల్లో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని పునరుద్ధరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నాలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు మాసాని వెంకటయ్య, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు హాఫీజ్, భీమ్ శాప్ప, శ్రీనివాస్, అనంతయ్య, మురళి గుప్త, కృష్ణ, ఉదయ్, కార్యదర్శులు ఆనంద్, ఎజాజ్, జి. శ్రీనివాస్, కృష్ణ, అరుణ్ రెడ్డి, నాగిరెడ్డి, జగన్, శ్రీకాంత్, రాకేష్, సంతోష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లాతో పాటు మండల జర్నలిస్టులకు ఇండ్ల స్తలాలను కేటాయించాలని,జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీ చేయాలని,దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జెఎఫ్) ప్రతినిధులు డిమాండ్ చేశారు.టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన చేపట్టారు.జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ....ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం జర్నలిస్టులు కృషిచేస్తున్నారని తెలిపారు.ఎండనక,వాననక విధుల్లో ఉంటున్నారు.తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారు.ఉద్యమం సందర్భంగా,ఆ తరువాత కూడా వందలాది మంది చనిపోయారు.పరిస్థితులు మారుతున్నాయి.ప్రభుత్వాల విధానాలు మారిపోతున్నాయి.కానీ,జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు.ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్ల కింద మార్చేసి హక్కులను కాలరాసింది.కార్మిక చట్టాలను తుంగలో తొక్కింది.అటు యూనియన్ ప్రభుత్వం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి,సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదు.చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదు.అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారు.అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.అదేవిధంగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీచేయాలి.అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ కార్డు ఇవ్వాలి.ఒకే యూనియన్ నుంచి ప్రాతినిధ్యం వహించే వారిని అక్రిడిటేషన్ కమిటీల నుంచి తొలగించాలి.అందరికి సమాన ప్రాతినిధ్యం కల్పించాలి.జర్నరలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలి.ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నరలిస్టుకూ హెల్త్ కార్డులివ్వాలి.కంట్రిబూషన్ ను ప్రభుత్వమే జర్నలిస్టుల తరపున చెల్లించాలి.సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇండ్లస్థలాలు వెంటనే ఇవ్వాలి.యుద్ధప్రాతిపదికన ప్రక్రియకు శ్రీకారం చుట్టి జిల్లా,మండల కేంద్రాల్లో విలేకరులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి.రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం మోడీ సర్కార్పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ భుజంగరావుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్,జిల్లా కార్యదర్శి రాంచందర్,జిల్లా నాయకులు మధు,అనిత,ప్రవీణ్,అఖిల్, రాజు, క ృష ్ణ, రాజేంద ర్, శ్రీకాంత్ గౌడ్,సురేష్,లక్ష్మణ్,ఆనంద్,లక్ష్మణ్,తిరుపతి పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణిలో 39 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి నిర్వహించారు.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ లో మంత్రి కొండా సురేఖ



**వరంగల్, నేటి శుభోదయ :** వ్యాధుల నుండి కాపాడటంలో ఒక శక్తివంతమైన ముందడుగు. నులిపురుగుల సంక్రమణను ముందుగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం, ద్వారా భవిష్యత్ ఉత్పాదకతను బలోపేతం చేస్తుందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు.వరంగల్ నగరంలోని దేశాయపేట నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకునినులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని పాఠశాల విద్యార్థులకు మంత్రి కొండా సురేఖ స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఔషధాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ చిన్న పిల్లల శారీరక, మానసిక ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత పౌష్టికాహార లోపం ఏర్పడి వారు శారీరకంగా మానసికంగా బలహీన పడతారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరించి 1 నుండి 19 ఏండ్ల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించేలా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వంద శాతం మంది విద్యార్థులకు ఈ మాత్రలు అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.పాఠశాలల్లో గైర్హాజరైన పిల్లలకు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తదుపరి విడతలో (మోప్-అప్ డే రోజున) ఈ మాత్రలు అందేలా చూస్తామని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారుమనోహర్, ఎస్వీఆర్ వెంకట్, భాను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సుడిగుండంలో నందివనపర్తి ప్రభుత్వ పాఠశాలలు.

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య**





**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నంది వనపర్తి హైస్కూల్ ప్రైమరి స్కూల్ విజిట్ చేసినారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం జంగయ్యతో కలిసి సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ,హైస్కూల్ లొ టీచర్స్ 15 మందికి 13 మంది వున్నారు .ఇద్దరు టీచర్స్ బదిలీపై వెళ్లిన ఇప్పటికి ఖాళీలు భర్తీ కాలేదు 261 మంది విద్యార్థులు వున్నారు. ప్రైమరి స్కూల్ ల్లో 5 మంది టీచర్లు 82 మంది విద్యార్థులు వున్నారు 2 స్కూల్లాల్లో స్కూలు యూనిపారం కొన్ని నోట్ బుక్స్ రాకపోవడం సిగ్గుసేటు ప్రైవేట్ స్కూల్లకు దిటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చి దిద్దుతా అని చెపుతున్నప్పటికి ప్రభుత్వ స్కూల్లాల్లో చదివే విదర్థుల పట్ల ప్రభుత్వనికి ఎంత ప్రేమ ఉందొ దీన్ని బట్టే అర్థం ఐతుంది హైస్కుల్ ముందు వున్నా బాత్ రూములు. మీద మీట మీట లోపట లోట లోట అన్నట్లు వుంది 2 స్కూల్లకు బాతురు ములు ఉన్నవి ఇవి వాడుకలో లేవని అంటున్న బాతురూములల్లో విపరీతమైన మురికి ఏర్పడి ఈగలు దోమలతో నిండి దుర్వసనతో విద్యార్థులకు రోగాలు వచ్చే ప్రమాదం వుంది వెంటనే క్లిన్ చేసి వాడుకలోకి తేవాలి.హైస్కూల్ బాతు రూములల్లో వాటర్ సరిగ రాకపోవడం వలన అపరిశుభ్రంగా వున్నవి క్రిష్ణ వాటర్ భోర్ వాటర్ కలిపి రావడంవలన విద్యార్థులు టీచర్స్ వాటర్ రోజు 15 డబ్బాలు మినరల్ వాటర్ కొని తాగుతున్నారు స్కూల్ ఆవరణలో మొత్తం చెట్లు పిచ్చిమొక్కలతో నిండివుంది క్లిన్ గా లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎప్పుడో నిర్మించిన పాత బిల్డింగ్ రుములు పెచ్చులు వుడిపోతు న్నవి



ఎప్పుడు కూలి పోతావో నని విద్యార్థులు టీచర్లు భయందో లోనాలో వున్నారు స్కూల్ రూములకు ఎప్పోడో కలర్స్ వేసినారు అది అంత పోయింది కాబట్టి వెంటనే గోడలకు కలర్స్ వేయాలి మధ్యాహ్నం భోజనం వంటసామాను పెట్టుకునే రూము రేకులు పగిలి పోయినవి వర్షం వస్తే వంటసామను తడిచి పోయే ప్రమాదం వుంది కాబట్టి కోత్త రేకులు వేసి మారమతులు చేయాలి. ప్రభుత్వ స్కూల్లను పట్టించుకోని విద్యాశాఖ కార్పొరేట్ స్కూల్లకు దిటుగా అన్ని రంగాలలో తీర్చిదిద్దుతమనీ సకల సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం పదే పదే ఊపదంప్పుడు మాటలు చెపుతున్నప్పటికి ఆచరణలో మాత్రం చేతలు లేవు ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరవాలి విద్యాశాఖ మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ స్కూల్లను విజిట్ చేసి కనీస కార్యాలు కల్పించాలి స్కూల్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సమస్యలు పరిస్కరం చేయాలి. ఈ కార్యక్రమంలొ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం జంగయ్య ఎం వెంకటయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**-డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులుగా కంబాలపల్లి మహేష్, గజ్జల మహేష్**

**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండలం కమిటీని ఆదివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో జరిగిన మండల మహాసభలో 15 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా కంబాలపల్లి మహేష్, గజ్జల మహేష్ లను ఎన్నుకున్నారు. మండల కోశాధికారిగా కంబాలపల్లి బాల్ రాజ్, ఉపాధ్యక్షులుగా సందీప్, రమేష్, రవి, మండల సహాయ కార్యదర్శులుగా సాయి, శివ, ప్రవీణ్, మండల కమిటీ సభ్యులుగా శ్రీకాంత్, ఆనంద్, సాయికుమార్, చరణ్, గణేష్ లను ఎన్నుకున్నారు.





## వర్షాభావంతో కప్పనాట నిర్వహించిన గ్రామస్తులు

**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో వర్షాలు కుర వకపోవడంతో గ్రామస్తులు సంప్రదాయ ఆచారమైన కప్పనాట నిర్వ హించారు. పంటలు ఎండిపోకుండా, చెరువులు నిండాలని, రైతులకు సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు కలిసి కప్పను అలంకరించి గ్రామ ప్రధాన వీధుల గుండా ఇంటింటా తిరిగారు. ఈ సందర్భంగా సంప్రదాయ వాన పాటలు పాడుతూ వరుణదేవుడిని ప్రార్థించారు.గ్రామస్తులు ఇంటి ముందు నీళ్లు పోసి, ధాన్యం, బియ్యం, ఇతర నైవేద్యాలను సమర్పిస్తూ ఈ ఆచారంలో పాల్గొన్నారు. పెద్దల నుంచి వస్తున్న ఈ సంప్రదాయం ప్రకృతి అనుగ్రహం కోసం చేసే సామూహిక ప్రార్థనగా భావిస్తామని వారు తెలిపారు. వర్షాభావం కారణంగా సాగు పనులు ఆలస్యమవుతున్నాయని, రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.గ్రామ వీధుల్లో మారుమో



గిన వాన పాటలు, చిన్నారుల సందడి, మహిళల భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, రైతులు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, త్వరలోనే సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని మనసారా ప్రార్థించారు.

## 19వ వార్డ్ కౌన్సిలర్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

**వరంగల్, నేటి శుభోదయ :** విద్యార్థులు శుభ్రత పాటించి రోగాలు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా పురపాలక సంఘం పరకాల పట్టణంలో బీసీ కాలనీలో ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు.1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని ఆయన సూచించారు.నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు. అనంతరం పాఠశాలలో వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు మోను ప్రకారం భోజనం పెట్టాలని నిర్వాహకులకు ఆయన



సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గౌడుగు రజిత నాగరాజ్, బండి శ్రీధర్,ఏఎన్ఎం రజిత,ఆశ వర్కర్స్ నిర్మల,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం మండల డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



**నేరేడ్ మెట్, నేటి శుభోదయ :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండలం కమిటీని ఆదివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో జరిగిన మండల మహాసభలో 15 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా కంబాలపల్లి మహేష్, గజ్జల మహేష్ లను ఎన్ను కున్నారు. మండల కోశాధికారిగా కంబాలపల్లి బాల్ రాజ్, ఉపాధ్యక్షులుగా సందీప్, రమేష్, రవి, మండల సహాయ కార్యదర్శులుగా సాయి, శివ, ప్రవీణ్, మండల కమిటీ సభ్యులుగా శ్రీకాంత్, ఆనంద్, సాయికుమార్, చరణ్, గణేష్ లను ఎన్నుకున్నారు.

## మల్లికార్జున నగర్ యూఎల్సీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి, నేటి శుభోదయ :** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో దీర్ఘకాలంగా కొనసాగు తున్న యూఎల్‌సీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు సోమవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.కాలనీలో సుమారు 170 ఇళ్లు యూఎల్‌సీ పరిధిలో ఉండటంతో గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న యూఎల్‌సీ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యూఎల్‌సీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చిందని, త్వరలోనే సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మేకల రామ్ యాదవ్‌తో పాటు మల్లికార్జున నగర్ కాలనీవాసులు వెంకటయ్య, అచ్యుత రావు, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, రాజలింగం, శేషుబాబు, మనోహర్, ఎస్‌వీఆర్ వెంకట్, భాను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కేశంపేట, నేటి శుభోదయ :** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆ ర్ఎఫ్) చెక్కులను షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాల యంలో బీఆర్ఎస్ నాయకులు కేశంపేట మండలానికి చెందిన లబ్దిదారులకు అందజేశారు. దత్తాయపల్లి గ్రామానికి చెందిన తట్టేపల్లి తరుణ్, యాదయ్య, నర్సింలు, రవి, తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన రాజమోని అంజమ్మ, బట్టిని యాదయ్య, గోస్కే నర్సిములు, కోనాయపల్లి గ్రామానికి చెందిన ఢిల్లీ లక్ష్మమ్మ, లెమ్మమిడి గ్రామానికి చెందిన దిద్దెల శంకరమ్మ, అల్వాల్ గ్రామానికి చెందిన కుమ్మరి అంతయ్య, సంతాపూర్ గ్రామానికి చెందిన ఎద్దు ప్రణతి తదితరులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగధన్ సర్పంచ్ నాగిళ్ల వెంకట్ గోపాల్, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, తొమ్మిదిరేకుల మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, లెమ్మమిడి డిప్యూటీ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు మహేష్, దినేష్ సాగర్, శశినేత, చంద్రశేఖర్, సంతోష్ రెడ్డి, ఎస్. మహేష్, అల్వాల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దారూర్ పీహెచ్‌సీలో విజయవంతమైన నార్మల్ డెలివరీ.. -వైద్య సేవలకు ప్రశంసలు



**వికారాబాద్ , నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా దారూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ విజయవంతంగా నిర్వహించబడింది. ప్రసవం అనంతరం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు, ఆనందం వ్యక్తం చేశారు.న్యాచురల్ డెలివరీలను ప్రోత్సహిస్తూ గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ శాంతి ప్రత్యేక కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నందుకు ఆమెను గ్రామ ప్రజలు అభినందించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయనే నమ్మకాన్ని కల్పిస్తూ దారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు

## సర్ ప్రక్రియ త్వరగా 100 శాతం పూర్తి చేయాలి -ఆర్డీవో కసబోయిన సురేష్



**మంథని, నేటి శుభోదయ :**
మంథని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజినల్ అధికారి (ఆర్డీవో) కసబోయిన సురేష్ అధ్యక్షతన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, బీఎల్ఓలు (బిఎల్ఓ లు) మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కసబోయిన సురేష్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమంలో భాగంగా వచ్చే త్వరగా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసి, వాటిని ఆన్‌లైన్‌లో 100 శాతం మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా పలు సూచనలు, సలహాలు కూడా అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థుల విద్యాభివృద్ధికి వృత్తి విద్య అధ్యాపకుల చేయూత



**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :**
పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీపిండిప్రోలు: గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి విద్యలో రాణించాలనే సదుద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిండిప్రోలు వృత్తి విద్య అధ్యాపకులు సేవా స్ఫూర్తిని చాటుకున్నారు.కళాశాలలో చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులను వృత్తి విద్య అధ్యాపకులు పాల్వాయి నారాయణరావు, చంద్రమౌళి, శ్రీనివాస్, పరుశురాం, శ్రీలత, ఉపేంద్ర చారి, వీరభద్రం, ఉపేందర్ తమ సొంత ఖర్చులతో సమకూర్చి విద్యార్థులకు పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపి, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యాపకులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రామకృష్ణ గారు వృత్తి విద్య అధ్యాపకుల సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. తన వంతుగా కూడా విద్యార్థులకు మరికొన్ని నోట్‌బుక్స్ అందజేస్తానని ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రామకృష్ణ గారు హామీ ఇచ్చారు.అధ్యాపకుల చేయూత పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కళాశాల సిబ్బంది చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

## మర్పల్లిలో సబ్‌స్టేషన్, ఆరోగ్య కేంద్రం ప్రారంభం..
### అభివృద్ధికి పెద్దపీట -గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ , నేటి శుభోదయ :**
వికారాబాద్,మర్పల్లి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో రూ.3.04 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను, మండల కేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు పర్వీన్ బేగం నూతన గృహాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రాజకీయంగా తనకు జన్మనిచ్చిన మర్పల్లి అంటే ప్రత్యేక అనుబంధం ఉందని, అందుకే మండల అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చోట్ల కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, దీంతో వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆయన, మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. మర్పల్లి మండలానికి పబ్లిక్ స్కూల్ కూడా మంజూరైనట్లు వెల్లడించారు.వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని, రైతు భరోసా నిధులను వానాకాలం పంటల సాగుకు ముందుగానే రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులకు భూ సమస్యలు తలెత్తకుండా భూ భారతి కార్యక్రమాన్ని తీసుకొచ్చామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం ఆశించిన స్థాయిలో జరగలేదని, కానీ ప్రస్తుతం రెండేళ్లు పూర్తికాకముందే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లను మంజూరు చేయడమే తన లక్ష్యమని చెప్పారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు.హాస్టల్ విద్యార్థుల కోసం కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచామని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, రూ.750 కోట్లతో హ్యామ్ విధానంలో నియోజకవర్గంలోని రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయని, భవిష్యత్తులో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ మిగులు భూమి హ్యాండ్ ఓవర్ చేయాలని తహసీల్దార్‌కు వినతి



**కేశంపేట, నేటి శుభోదయ :**
కేశంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 37, 38లో వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఉన్న గ్రామ పంచాయతీ మిగులు భూమిని అధికారికంగా గ్రామ పంచాయతీకి హ్యాండ్ ఓవర్ చేయాలని కోరుతూ గ్రామ వార్డు సభ్యులు సోమవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, గ్రామ పంచాయతీకి చెందిన మిగులు భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం పంచాయతీ ఆధీనంలోకి రావాల్సి ఉందని తెలిపారు. ఆ భూమిని గ్రామ పంచాయతీకి అప్పగించడం ద్వారా గ్రామాభివృద్ధి పనులు, ప్రజా అవసరాలకు సంబంధించిన మౌలిక వసతుల కల్పన, సామాజిక అవసరాల కోసం భవనాల నిర్మాణం, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు భూమి వివరాలను పరిశీలించి, అవసరమైన పరిపాలనా ప్రక్రియను వేగవంతం చేసి, గ్రామ పంచాయతీకి భూమిని అధికారికంగా అప్పగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ హక్కులకు సంబంధించిన భూమిని రక్షించడం, భవిష్యత్తు అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వారు అభిప్రాయపడ్డారు.ఈ వినతిపత్రం అందజేసిన వారిలో వార్డు సభ్యులు గంజాయి దశరథ్, పోలేని సతీష్, బొజ్జం శ్రీశైలం, నాగిళ్ల వెంకట్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 103 ఫిర్యాదులు
### -ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం (103) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 23, ఇతర శాఖలకు 80, మొత్తం 103 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, కె.చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి (సర్) పర్యవేక్షణ లో బీజేపీ నాయకులు



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (సర్) కార్యక్రమం నిర్వహణను పర్యవేక్షించిన బీజేపీ నాయకులు, నీలకంఠం పాండ్, పద్మ అనిల్ ఈ సందర్భంగా సంబంధిత బి ఎల్ ఓ తో కలిసి ఓటర్ల వివరాల ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించి,దరఖాస్తు ఫారాలను స్వయంగా నింపడం జరిగింది.ప్రజలు తమ ఎపిక్ ఓటర్ ఐడి నంబర్ ద్వారా ECINET తమ పోలింగ్ బూత్,సీరియల్ నంబర్ తదితర వివరాలను ముందుగానే తెలుసుకొని సంబంధిత బి ఎల్ ఓ ను సంప్రదిస్తే, నమోదు ప్రక్రియ మరింత సులభంగా, వేగంగా పూర్తవుతుంది.అర్హులైన ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,అవసరమైన పత్రాలు మరియు సమాచారాన్ని అందిస్తూ బి ఎల్ ఓ లకు పూర్తి సహకారం అందించాలని కోరుతున్నాము. ప్రజల సహకారంతో సర్ కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందని ఆశిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు నీలకంఠం పాండు, మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్,బి ఎల్ ఓ లు పద్మ శేఖర్, నర్సమ్మ,యాదమ్మా, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ సాంస్కృతికోద్యమ రథసారథి అరుణోదయ నాగన్న సంస్మరణ సభ

**-సభలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవి చలపతిరావు**



**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :** అరుణోదయ సంస్కృతికోద్యమ రథసారథి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న సంస్మరణ సభ ఈరోజు 13 –07–2026 రాజారంలో జరిగింది. సంస్మరణ సభ ప్రారంభానికి ముందు గ్రామంలో అరుణోదయ కళాకారులతో కోలాటం,డప్పు డాన్సులతో ప్రదర్శన జరిగింది. బొడ్రాయి సెంటర్లో శ్రీపాద శ్రీహరి విగ్రహానికి గాదె మాధవ రెడ్డి గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుణోదయ నాగన్న స్తూపాన్ని న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవి చలపతిరావు గారి ఆవిష్కరించారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు మందుల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు మాధవరెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి దేవి చలపతిరావు మాట్లాడుతూ నాగయ్య 50 ఏళ్లుగా విప్లవోద్యమంలో సాంస్కృతిక ఉద్యమ సారథిగా పార్టీ నాయకుడిగా ప్రజలకు నాయకత్వం వహించాడు అని అన్నారు.ఈ ప్రాంతంలో భూస్వాముల, పెత్తందారులు కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రాష్ట్ర అగ్ర నాయకులతో పాటు నాగన్న పాల్గొన్నారు. కానూరి తాత,అరుణోదయ రామారావు,నాగన్నలు విప్లవ గేయాలతో బుర్ర కతలతో ఆంధ్ర లోకాన్ని తెలుగు ప్రజలను చైతన్య పరిచారు. ఈ అగ్ర అరుణోదయ కళాకారులు లేని లోటును నేటి యువ కళాకారులు తీర్చాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు మాట్లాడుతూ నేడు దేశంలో హిందుత్వ పాసిస్తూ భావాజాలం ప్రజలపై మనుషులను విషతుల్యం చేస్తుందని ఈ సమయములో నాగన్న లాంటి విప్లవ సాంస్కృతిక ఉద్యమ రథసారధిని కోల్పోవడం పీడిత ప్రజలకు ప్రజా సంస్కృతికి నష్టమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు గాజే ఝాన్సీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల చంద్రారెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అరుణోదయ సాంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి అరుణోదయ జిల్లా అధ్యక్షులు పోలే పొంగు నాగయ్య ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు వేణు సిఎల్సి రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ జిల్లా నాయకులు ప్రకాష్,కోలా లక్ష్మీనారాయణ,సురేష్,వెంకటరామిరెడ్డి,గిరి,కాశీం, వీరబోయిన మల్లయ్య,జగన్,కుటుంబ సభ్యులు జీవిత సహచరి పరకాల లక్షి ,అజయ్, గ్రామ సర్పంచ్ మందుల అరుణ గ్రామ పెద్దలు శ్రీనివాసరెడ్డి,మందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి -చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



**మంథని, నేటి శుభోదయ :** మంథని పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో బ్రిడ్జి నుంచి డిపో వరకు, అలాగే డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల సౌకర్యార్థం 90 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా తమ భవనాన్ని స్వచ్ఛందంగా తొలగించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,ముస్కుల సురేందర్ రెడ్డి, ముస్కుల జనార్ధన్ రెడ్డిలను ఆయన అభినందించారు. ఇదే విధంగా మిగిలిన ప్రజలు కూడా పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నాన్–వెజ్ మార్కెట్, స్మశానవాటికతో పాటు పలు అభివృద్ధి పనులను రానున్న పుష్కరాల నాటికి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంథని సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ మున్సిపాలిటీకి, పాలకవర్గానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి.

**-సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.**





**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల నమోదు తీరును భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట పరిశీలించి పలు సూచనలు అందించారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ మెడికల్ కాలనీ లలో ఇంటింటా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడారు కాలనీ లలో ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సబ్ కలెక్టర్ ఆరా తీశారు. సంబంధిత బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ నిర్ణీత గడువులోగా ఫారాల సేకరణ చేపడుతున్నట్లు సబ్ కలెక్టర్కు తెలిపారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, అందులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు . అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం చూపాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కీలక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని సబ్ కలెక్టర్ కోరారు. అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు మరియు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## 5.1 కిలోల గంజాయి పట్టివేత



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** సంబల్పూర్ టు నాందేడ్ వెళ్తున్న నాగవల్లి ఎక్స్ప్రెస్ ట్రైన్ లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న బీహార్ కు చెందిన అఖిల్ ఆలం,మహమ్మద్ చాంద్ లను అరెస్టు చేసి వారి నుండి 5.1 కిలోల గంజాయి,రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ రైల్వే పోలీస్ ఎస్ హెచ్ ఓ తెలిపారు.రొటీన్ ట్రైన్ చెకింగ్లో భాగంగా ఈ చెకింగ్ చేసే సమయంలో గంజాయి దొరికింది.కేసు నమోదు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచారు.ఇట్టి తనిఖీలలో ప్రోహిబిషన్ & ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ.గంగాధర్,మల్లేష్ ట్రైనీ ఏఈఎస్ గాయత్రి,కానిస్టేబుల్స్ దేవేందర్,శైలేష్,గౌతమ్ లు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**-టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి**






**మంథని/పెద్దపల్లి, నేటి శుభోదయ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుట కొరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఫ్లాకారులతో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి మాట్లాడారు.జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేస్తున్నారు. ఎండనక, వాననక విధుల్లో ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారు. ఉద్యమం సందర్భంగా, ఆ తరువాత కూడా ఎంతోమంది చనిపోయారు. పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు మారిపోతున్నాయి. కానీ, జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు. ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్‌ల కింద మార్చేసి హక్కులను కాలరాసింది. కార్మిక చట్టాలను తుంగలో తొక్కింది. అటు యూనియన్ ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదు. చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారు. అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ఒక యూనియన్ వారికే అవకాశం ఇవ్వడం మూలంగా అన్యాయం జరుగుతున్నది. వెంటనే లోపాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రైవేటు కార్పొరేటు ఆసుపత్రుల్లో చికిత్స అందించే విధంగా హెల్త్‌కార్డులిచ్చి ఆదుకోవాలని అన్నారు. గత 40 ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతిన అమలుచేయాలి. జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ బస్సు పాసులు ఇవ్వాలి. కరోనాకు ముందు జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించేలా మోడీ సర్కార్‌పై ఒత్తిడి తేవాలి. ఈ సమస్యలను వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు.–ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచిత విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జంగాపల్లి సాగర్, షాబీర్ పాషా, పూసాల రవి, గౌడ సతీష్ కుమార్, సంపత్ కుమార్, సొత్కు రమేష్ నల్లూరి లింగన్న, శంకరయ్య, నరేష్ టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు ఉన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సన్మానించిన బేకరీ రాజు



**మొయినాబాద్, నేటి శుభోదయ :** దళిత గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్దేశంతో 1995లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు సోమవారం నాడు హైదరాబాద్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగిందని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్& మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా మెంబర్ బేగరి రాజు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత ఆదివాసుల పైన అత్యాచారాలు, మాన భంగాలు మదర్లు రోజుకు ఏదో ఒకచోట ఒకటి లేదా రెండు జరుగుతున్నాయని అలాంటివి జరగకుండా రాష్ట్రంలో జిల్లాల్లో ప్రత్యేకంగా ఒక కమిటీ నియమించి పరిష్కారం దిశగా ఉండాలని ఉద్దేశంతో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీకి రంగారెడ్డి జిల్లా మెంబెర్ గా ఎన్నికైనందుకు బేగరి రాజును ప్రత్యేకంగా అభినందించిన ఈ కార్యక్రమం లో దళిత సేన జాతీయ అధ్యక్షులు జె.బి రాజు,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మయ్య, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్,అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ యాదగిరి, రాజేష్, ఇమ్మల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**షాద్నగర్, నేటి శుభోదయ :** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ హైస్కూల్ (కాలేజ్ గ్రౌండ్) మరియు ప్రభుత్వ బాలికల పాఠశాల, మంథని ప్రాంగణంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక హాజరై విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు, మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాలికల పాఠశాలలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు తెలియజేయగా, ఆ చెట్టును తక్షణమే తొలగించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అలాగే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ ( ఎం ఎల్ హెచ్ పి), మేరీ సపూర్ణ ( సి హెచ్ ఓ), డా. విజయ్, ఎం. శ్రీనివాస్ ( ఎం పి హెచ్ ఈ ఓ), శ్రావణి ( ఎం ఎల్ హెచ్ పి ), శ్వేత ( ఏ ఎన్ ఎం ), దామోదర్ (హెల్త్ అసిస్టెంట్), ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్ మాస్టర్ సురేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్. సుమలత, భరత్ రెడ్డి, కొమురోజు శ్రీనివాస్ (పీడీ ), తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలు చేసేది బిఆర్ఎస్సే




**మధిర, నేటి శుభోదయ :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి అద్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రభుత్వ బాలికల పాఠశాల లో స్పోర్ట్స్ నాలెడ్జి ఆన్ వీల్స్ అనే కార్యక్రమం లో భాగంగా విశాల్ బాస్కెట్‌బాల్ కోచ్, రహీం ఫుట్‌బాల్ కోచ్, తిరుపతి స్విమ్మింగ్ కోచ్, రాహుల్ ఫిజియో, అభిషేక్ సీనియర్ ఆటగాడు, వీరూ ప్లేయర్స్ కి వార్మప్ మరియు కూలింగ్ వ్యయమాల పైనా మరియు ప్లేయర్స్ కి గాయాలు కాకుండా ఏ విధంగా వ్యాయామం చేయాలో వివారించారు. ఈ కార్యక్రమంలో ఏ.సురేష్ జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి, కొమురోజు శ్రీనివాస్ పీడీ, జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పీడీ, పిఇటీ లు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్



**ఏన్కూరు, నేటి శుభోదయ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న విద్యార్థినిలకు అందరికీ ఆల్బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ.... నులిపురుగుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పౌష్టికమైన ఆహారాన్ని తినాలని ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. నులిపురుగులు ఉన్నట్లయితే శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉండదని వాటిని నివారించడానికి ఆల్బెండజోల్ ఉపయోగపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, కేజీబీవీ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వార్డెన్లు, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన విమానాశ్రయంగా 4వ స్థానం అవార్డును అందుకున్న హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం









**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** 2026 జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ ప్రకటించిన ప్రకారం,యునైటెడ్ కింగ్డమ్కు చెందిన ప్రముఖ ట్రావెల్ ఎక్స్పీరియన్స్ ప్రొవైడర్ అట్రాక్షన్ టికెట్స్.కామ్ విడుదల చేసిన ప్రపంచ ర్యాంకింగ్స్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన విమానాశ్రయాల జాబితాలో 4వ స్థానాన్ని దక్కించుకుంది.ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ జాబితాలో స్థానం సంపాదించిన రెండు భారతీయ విమానాశ్రయాల్లో హైదరాబాద్ విమానాశ్రయం ఒకటి.ఈ గుర్తింపు అట్రాక్షన్ టికెట్స్.కామ్ 'హ్యాపియెస్ట్ ఎయిర్పోర్ట్స్ ర్యాంకింగ్ లో భాగంగా లభించింది.ఈ అధ్యయనంలో ప్రపంచవ్యాప్తంగా 140కు పైగా విమానాశ్రయాలను కుటుంబాలకు అనుకూలమైన తొమ్మిది ప్రధాన ప్రమాణాల ఆధారంగా విశ్లేషించారు.హైదరాబాద్ విమానాశ్రయం 20 మార్కులకు గాను 18.5 మార్కులు సాధించింది.ఈ మూల్యాంకనంలో గూగుల్ సమీక్షల రేటింగ్లు,పిల్లల ఆట స్థలాలు,కుటుంబాల కోసం ప్రత్యేక భద్రతా తనిఖీ లేన్లు, శిశు సంరక్షణ (బేబీ-చేంజింగ్) సదుపాయాలు,బేబీ స్ట్రోలర్ సేవలు,విశ్రాంతి,నిద్ర కోసం ప్రత్యేక ప్రాంతాలు,వై-ఫై నాణ్యత,విమానాశ్రయ విస్తీర్ణం,అలాగే న్యూరోడైవర్జెంట్ ప్రయాణికులకు అందించే సౌకర్యాలను పరిగణనలోకి తీసుకున్నారు.ఈ తొమ్మిది ప్రమాణాలపై ప్రతి విమానాశ్రయానికి 20 మార్కులలో స్కోరు కేటాయించగా,2026 మే నెలలో నిర్వహించిన డేటా విశ్లేషణ ఆధారంగా తుది ర్యాంకింగ్ను రూపొందించారు.ఈ గుర్తింపు సందర్భంగా జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సిఈఓ శ్రీ కదిర్ కదిరవన్ మాట్లాడుతూ..ప్రపంచంలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన విమానాశ్రయాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం హైదరాబాద్ విమానాశ్రయానికి గర్వకారణం.ఆధునిక ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన,ఆలోచనాత్మకమైన,అందరికీ అందుబాటులో ఉండే ప్రయాణ అనుభవాన్ని అందించాలనే మా నిరంతర నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనం.పిల్లలకు అనుకూలమైన సదుపాయాల నుంచి కుటుంబాలకు వ్యక్తిగత సహాయ సేవల వరకు ప్రతి అంశాన్ని మరింత సౌకర్యవంతమైన, సాఫీగా సాగే,చిరస్మరణీయమైన ప్రయాణ అనుభవాన్ని అందించేలా రూపొందించాము.ఈ గుర్తింపు ప్రపంచ స్థాయి ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే మా సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తుంది.ఆధునిక ప్రయాణికుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా నిరంతరం ఆవిష్కరణలు చేస్తూ,సేవలను మెరుగుపరుస్తూనే ఉంటాము" అని తెలిపారు.కుటుంబాలకు అంతరాయం లేని,సమగ్రమైన ప్రయాణ అనుభవాన్ని అందించడంపై హైదరాబాద్ విమానాశ్రయం నిరంతరం దృష్టి సారించడమే ఈ ఘనత సాధించడానికి కిలక కారణంగా నిలిచింది.విమానాశ్రయంలో పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు,కుటుంబ గదులు,టెర్మినల్లోని వివిధ అంతస్తుల్లో అత్యాధునిక శిశు సంరక్షణ గదులు,ఉచిత బేబ్ స్ట్రోలర్ సేవలు,అలాగే ప్రయాణమంతా కుటుంబాలకు సహాయం అందించేలా శిక్షణ పొందిన ప్రయాణికుల సేవా సిబ్బంది అందుబాటులో ఉన్నారు.అదనంగా,థెరపీ డాగ్స్, యోగా గది,విభిన్న ఆహార,పానీయాల ఎంపికలు,కుటుంబాలకు అనుకూలమైన రిటైల్ సేవలు వంటి సౌకర్యాలు ప్రయాణ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తున్నాయి.ఈ అంతర్జాతీయ గుర్తింపు హైదరాబాద్ విమానాశ్రయాన్ని తదుపరి తరం ప్రయాణికుల అనుభవానికి ఒక ప్రపంచ ప్రమాణంగా నిలబెడుతోంది.అత్యాధునిక మౌలిక సదుపాయాలు,ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన సేవలు,మానవీయ స్పర్శతో కూడిన సేవా విధానాలు సమన్వయంతో కూడిన అనుభవాన్ని అందించే విమానాశ్రయంగా హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.

## కేశంపేటలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం



**కేశంపేట, నేటి శుభోదయ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కేశంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కేజీబీవీ పాటిగడ్డ, అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పంపిణీ చేశారు.కేజీబీవీ పాటిగడ్డలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డా. నిఖిత మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగులు ఉంటే రక్తహీనత (అనీమియా), పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం, చదువుపై ప్రభావం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని వివరించారు. అందుకే ప్రతి అర్హత కలిగిన చిన్నారికి ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయాలని సూచించారు.అదనంగా విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, భోజనానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ అంజిలమ్మ, ఎంపీహెచ్ఈఓ శివానందం, ఏఎన్ఎంలు పార్వతమ్మ, బసంత, కేజీబీవీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అధికారులు పిల్లల తల్లిదండ్రులు కూడా నులిపురుగుల నివారణపై అవగాహన కలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకం -అందే లక్ష్మణ్ రావు.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** మణికొండ,నెక్నంపూర్ పురజనులారా ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకం కాగా మీ యొక్క మీ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను సరి చూసుకోవడానికి,అప్‌డేట్ చేయడానికి ఇది సరైన సమయం కావున ప్రజల సేవార్థం గత వారం రోజులుగా కొనసాగిస్తున్న ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయ సహకారాల కార్యక్రమంలో భాగంగా సోమవారం శివాజీ నగర్ కమ్యూనిటీ హాలులో ఉదయం 10 నుండి 1 గంటల వరకు సాయంత్రం 4 నుండి 7 వరకూ స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్,సంగం శ్రీకాంత్,జై రామ్,రవి, ముత్యాలు, సహకారంతో అనూహ్య స్పందనతో విచ్చేసిన ప్రజల వద్ద ఉన్న ధరకాస్తు ఫాంరంలు పూరించడం,2002లో వారి యొక్క లేదా వారి పరివార సభ్యుల ఓటు వివరాలు సేకరించి ఇవ్వడం,స్థానికముగా ఉన్న వారి ఓటుకు సంబంధించిన బూతులెవల్ అధికారి వివరాలు సేకరించి తెలుపడం తదితర అంశాల వివరణ గావించి ప్రజలకు సంపూర్ణ సహకారం అందించిన అందే లక్ష్మణ్ రావు,సుమనలిని.ఇట్టి సేవా కార్యక్రమ సమయంలో 72 బూతులెవల్ అధికారి శ్రీనివాస్ గౌడ్,60 బూతులెవల్ అధికారి కాల్వ రాజు వారు కూడా సహకారాన్ని అందించారని తెలుపుతూ,తదనంతరం మంగళవారం రోజున కూడా ఇక్కడనే మ్యాపింగ్ కొనసాగుతోందని అందుకు స్థానికులు స్పందించి మా సేవలను సద్వినియోగ పరుచు కొగలరని మనవి చేస్తున్నాము.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మహా ధర్నా
## -వరదలా జాతీయ రహదారిపైకి దూసుకొచ్చిన జనం





**షాద్నగర్, నేటి శుభోదయ :** విన్నవించారు.. వినతులూ అందించారు.. ధర్నాలు చేశారు.. ర్యాలీలూ నిర్వహించారు.. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. ప్రజలు వ్యతిరేకిస్తున్నా తన పంతా మార్చుకోని ప్రభుత్వం తీరుపై ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు పెల్లుబీకాయి.. పార్టీలకు అతీతంగా నేతలు చేతులు కలిపారు.. మహా ధర్నాకు పిలుపునిచ్చారు.. 20 గ్రామాల ప్రజలు తరలివచ్చి జాతీయ రహదారిని దిగ్బంధించారు.. తమ కడుపు మంటను రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించేలా గట్టిగా నినదించారు. ఇది.. రంగారెడ్డి జిల్లా కొత్తూరు పురపాలక కేంద్రంలో సోమవారం చోటు చేసుకున్న ఘటన. వివరాల్లోకి వెళితే.. సిద్దాపూర్ ఏకో టౌన్షిప్ (డంపింగ్ యార్డ్) ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 641 ను రద్దు చేయాలని కొంతకాలంగా ప్రభావిత ప్రాంతాలైన కొత్తూరు, కేశంపేట, మహేశ్వరం మండలాల్లోని సుమారు 20 గ్రాముల ప్రజలు అర్థించారు. అయినా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లడంతో సొంత పార్టీ నేతలే తిరుగు బావుట ఎగురవేశారు. కలిసి వచ్చిన పార్టీల నేతలతో కలిసి జేఏసీ ఏర్పాటు చేశారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులను కలిశారు. నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నేతల వరకు వినతులు సమర్పించారు. గల్లీలు మొదలు తండాల్లో, పల్లెల్లో తిరుగుతూ ర్యాలీలు చేపట్టారు. చౌరస్తాల్లో ధర్నాలు నిర్వహించారు. అయినా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లడంతో జనం తమ ఆవేశాన్ని అదుపు చేసుకోలేకపోయారు. ఫలితంగా..

**ఆర్టీవో కు వినతి సమర్పించాలని..**
చివరిసారిగా షాద్ నగర్ ఆర్టీవో కు వినతి పత్రం సమర్పించి తమ గోడు వెల్లబోసుకోవాలని జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం బాధిత గ్రామాల ప్రజలు సిద్దాపూర్ లో సమావేశమయ్యారు. జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, భాజపా నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గం ఇన్చార్జి రమేష్, సిపిఎం నాయకులు రాజు, సాయిబాబా, ఎల్ హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, ఇతర ప్రజా సంఘాల నేతలు డంపింగ్ యార్డ్ వల్ల కలిగే అనర్థాలను మరోసారి ప్రజలకు వివరించారు. అనంతరం వాహనాల్లో ఆర్డీవో ఆఫీసుకు ర్యాలీగా తరలి వెళ్లేందుకు బయలుదేరారు.

**వాహనాలను అడ్డగించిన పోలీసులు**
పోలీసులు వాహనాల శ్రేణిని అడ్డగించడంతో నిరసనకారులు సిద్దాపూర్ నుంచి శేరిగూడ భద్రయ్యపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి వాహనాల ద్వారా కొత్తూరు బైపాస్ కు చేరుకుని 44వ జాతీయ రహదారిని దిగ్బంధించారు. అనూహ్య పరిణామంతో కంగుతిన్న పోలీసులు నిరసనకారులను బలవంతంగా డీసీఎం వాహనాల్లో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులంతా ఓచోట ఉండగా ఆందోళనకారులు మరో గ్రూపుగా విడిపోయి వైజంక్షన్ లో జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**పోలీసులపై తిరగబడ్డ జనం**
నిరసనకారులను అదుపు చేసే క్రమంలో ఒకానొక సమయంలో గిరిజన మహిళలు పోలీసులపై తిరగబడ్డారు. పురుషులను పోలీసులు లాక్కుని వెళుతుండగా వెనక నుండి పోలీసులను మహిళలు అదుపు చేయడం కనిపించింది. ఓ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రోడ్డుపై బోర్లా పడిపోయాడు. ఆగ్రహించిన పోలీసులు మీడియా ప్రతినిధులను సైతం వాహనాల్లో ఎక్కించి స్టేషన్ కు తీసుకెళ్లారు. మొత్తంగా రెండున్నర గంటల పాటు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

# ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు కేటాయించాలని కే.కే.కమిటీ సభ్యుడు కోదండరాంకు వినతిపత్రం అందజేసిన మంచర్ల శ్రీనివాస్.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు కేటాయించాలని కే.కే.కమిటీ సభ్యుడు కోదండరాంకు వినతి పత్రం అందజేసిన మంచర్ల శ్రీనివాస్ శంషాబాద్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి,ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ ఉద్యమకారుడు మంచర్ల శ్రీనివాస్ కే.కే.కమిటీ సభ్యుడు కోదండరాంకు వినతిపత్రం అందజేశారు.హైదరాబాద్‌లోని అమరజ్యోతి కార్యాలయంలో కే.కేశవరావు అధ్యక్షతన నిర్వహించిన రంగారెడ్డి,మహబూబ్‌నగర్,హైదరాబాద్ జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో సంవత్సరాలు ఉద్యమకారులు తమ సమయం,శ్రమ,జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.రాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా,ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఇప్పటికీ ప్రభుత్వ గుర్తింపు, సంక్షేమ ఫలితాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.శంషాబాద్ మండలంలోని ఉద్యమకారులందరినీ గుర్తించి, ఒక్కొక్కరికి 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తూ ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,ఉద్యమకారులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోదండరాంను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నగండు రాజేందర్,సాలివేంద్రి వెంకట్ రెడ్డి, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్,ఆర్.కే.తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ బీఎంఎస్ ఇంచార్జ్ మరాఠి కృష్ణమూర్తికి ఘన సన్మానం

**గజ్వేల్, నేటి శుభోదయ :** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) గజ్వేల్ ఇంచార్జ్ మరాఠి కృష్ణమూర్తిని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం బీఎంఎస్ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. సమాజ సేవలో మరాఠి కృష్ణమూర్తి చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. మరాఠి కృష్ణమూర్తి మాట్లాడుతూ, తనపై చూపిన అభిమానానికి మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన తహశీల్దార్ శ్రీనివాస్



**వనపర్తి, నేటి శుభోదయ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నంబావి పరిధిలోని కొప్పునూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఏఎన్ఎం జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్ పాల్గొని విద్యార్థులకు మాత్రలను అందజేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగుల సమస్య నుంచి రక్షణ పొందడంతో పాటు పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, జూలై 13న తెలంగాణ వ్యాప్తంగా మాత్రల పంపిణీ విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఏదైనా కారణంతో మాత్రలు తీసుకోలేని పిల్లల కోసం జూలై 20న 'మాప్-అప్ డే' నిర్వహించనున్నట్లు తెలిపారు.వైద్య శాఖ సూచనల ప్రకారం, 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడి చేసి నీటిలో కలిపి ఇవ్వాలని, 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్రను పొడి చేసి ఇవ్వాలని, 3 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక పూర్తి మాత్రను నమిలి మింగిన తర్వాత నీరు తాగాలని సూచించారు.మాత్రలను ఖాళీ కడుపుతో కాకుండా భోజనం చేసిన అనంతరం మాత్రమే తీసుకోవాలని వైద్య అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ అగ్రిటెక్ ఆవిష్కరణల వ్యవస్థను ప్రదర్శించడానికి అంతర్జాతీయ ఐటిఈసి ప్రతినిధి బృందానికి ఆతిథ్యం -ఎ-ఐడియా,ఐసిఏఆర్-నార్మ్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
భారతదేశ అగ్రిటెక్ ఆవిష్కరణల వ్యవస్థను ప్రదర్శించడానికి అంతర్జాతీయ ఐటిఈసి ప్రతినిధి బృందానికి ఆతిథ్యం ఇచ్చిన ఎ-ఐడియా,ఐసిఏఆర్-నార్మ్భరత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఐసిఆర్ ఐఎస్ ఏటి నిర్వహిస్తున్న 'సుస్థిర అభివృద్ధి కోసం వ్యవసాయంలో ఆవిష్కరణలు,వ్యవస్థాపకతను పెంపొందించడం' పై ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఐటిఈసి) అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమం కింద 24 దేశాల నుండి 46 మంది ప్రతినిధులతో కూడిన అంతర్జాతీయ బృందానికి యొక్క టి.బి.ఐ అయినఐసిఏఆర్-నార్మ్ ఎ-ఐడియా జూలై 13, 2026 న ఆతిథ్యం ఇచ్చింది.ఈ ప్రతినిధి బృందంలో 24 దేశాలకు (అల్జీరియా,బంగ్లాదేశ్,కోట్ డి ఐవరీ,క్రొయేషియా,డొమినికా,ఈజిప్ట్,ఫిజీ,ఘనా,గినియా,కెన్యా,లెబనాన్,లైబీరియా,మలావి, మాలి, మారిషస్, మొజాంబిక్, నేపాల్, నైజీరియా, ఒ మ న్, సియెర్రా లియోన్,శ్రీలంక,తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్,జాంబియా) చెందిన 46 మంది విశిష్ట ప్రతినిధులు (వ్యవసాయ నిపుణులు,పరిశోధకులు,విధాన నిర్ణేతలు,విద్యావేత్తలు) ఉన్నారు.భారతదేశ వ్యవసాయ ఆవిష్కరణల వ్యవస్థ,అగ్రిటెక్ వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో బిజినెస్ ఇంక్యుబేషన్ పాత్రపై ప్రతినిధులు ప్రత్యక్ష అవగాహన పొందడానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని అందించింది.ఐసిఏఆర్-నార్మ్ ప్రధాన శాస్త్రవేత్త మరియు ఎ-ఐడియా సీఈఓ డాక్టర్ రంజిత్ కుమార్ ఎ-ఐడియా యొక్క ఇంక్యుబేషన్ వ్యవస్థ గురించి సమగ్ర అవలోకనాన్ని అందించారు.అగ్రిటెక్ స్టార్టప్‌లను పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వాణిజ్యీకరించడం,అగ్రిప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం,ఆవిష్కరణల ఆధారిత వ్యవసాయ అభివృద్ధిని బలోపేతం చేయడంలో దాని చొరవలను ఆయన హైలైట్ చేశారు.ఎ-ఐడియా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ పూజ ఎస్. భట్, వ్యవసాయ రంగాన్ని విప్లవాత్మకంగా మారుస్తున్న ఎ-ఐడియా




ఇంక్యుబేటెడ్ స్టార్టప్‌లు అభివృద్ధి చేసిన వినూత్న ఉత్పత్తులు,సాంకేతికతలను ప్రదర్శించారు.ఐసిఏఆర్-నార్మ్ డైరెక్టర్, ఎ-ఐడియా ప్రెసిడెంట్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం..స్థితిస్థాపకత,సుస్థిరమైన వ్యవసాయ-ఆహార వ్యవస్థలను నిర్మించడంలో ఆవిష్కరణలు,పరిశోధనలు,అంతర్జాతీయ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.వ్యవసాయ పరిశోధన,వ్యవస్థాపకతలో భారతదేశం సాధించిన పురోగతిని ఆయన వివరించారు.సైన్స్,టెక్నాలజీ,ఆవిష్కరణల ద్వారా వ్యవసాయంలో ఎదురవుతున్న ఉమ్మడి సవాళ్లను పరిష్కరించడానికి అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య మరింత సహకారం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.పాల్గొన్న ప్రతినిధులు ఐసిఏఆర్-నార్మ్ ఎ-ఐడియా నాయకత్వంతో ఆలోచనలను పంచుకున్న ఇంటరాక్టివ్ సెషన్‌తో ఈకార్యక్రమం ముగిసింది.జ్ఞాన మార్పిడి,వ్యవస్థాపకత ప్రోత్సాహం,సామర్థ్య పెంపొందింపు ద్వారా ఆవిష్కరణల ఆధారిత వ్యవసాయ పరివర్తనను పెంపొందించడానికి,ప్రపంచ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఎ-ఐడియా యొక్క నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేసింది.

# ఓటు హక్కును కాపాడుకోవాలి
## - గడ్డం శేఖర్ యాదవ్.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వామ్యులై ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని నర్కూడ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన నర్కూడ గ్రామంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై గ్రామ ప్రజలకు, మహిళలకు, మహిళా మండలి గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా ప్రతి ప్రతిరోజు ప్రజల మధ్యలో ఉండి వారి ఓటు హక్కు కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీకు సహాయం అందించేందుకు బి ఎల్ ఓ లు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ పాలకవర్గం, ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన స్టాఫ్, గ్రామపంచాయతీ స్టాప్ అందుబాటులో ఉంటారని తెలిపారు.

# తెలంగాణ మోడల్ పాఠశాలలో స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేసిన అపెక్స్ ఆసుపత్రి యాజమాని సునీల్ కుమార్



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండలం మొర్గి తెలంగాణ మోడల్ పాఠశాల కళాశాలలో సోమవారం విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అపెక్స్ ఆసుపత్రి, సంగారెడ్డికి చెందిన సునీల్ కుమార్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, నాగలిగిద్ద ఎస్సై రామకృష్ణ విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అపెక్స్ ఆసుపత్రికి చెందిన సునీల్ కుమార్ మాట్లాడుతూ, తాను జన్మించిన గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేసే అవకాశం లభించడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులందరూ క్రమ శిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.అనంతరం మొర్గి, గోడేగాం, షాపూర్ పాఠశాలల విద్యార్థులకు కూడా స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ, సర్పంచ్ అన్నపూర్ణ, మాజీ ఎంపీటీసీ శంకరయ్య, స్వామి, గున్న సంగమేశ్వర్ గుప్త, చిలప్చేడ్ ఎంఈఓ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల పెద్ద ఆంజనేయులు సగర కి ఘనంగా సన్మాన కార్యక్రమం ..

## -విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన సగర సంఘం

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ సలహాదారులు మోడల పెద్ద ఆంజనేయులు సగర భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధికార ప్రతినిధిగా ఎంపికైన సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క సగర సంఘ సభ్యులకు, మహిళా సగర సంఘ సభ్యులకు, యువజన సగర సంఘ సభ్యులకు, పెద్దలకు, మిత్రులకు , శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ అంజయ్య నగర్ సగర సంఘం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర కి, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంఘ అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర , ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర , కోశాధికారి మోడల రవికుమార్ సగర, గౌరవ సలహాదారులు మాన్యంకొండ కొండ సగర , మోడల నరసింహ సగర , ఉపాధ్యక్షులు ఎస్. రాజు సగర, గుంటి కృష్ణ సగర , కె. కురుమయ్య , ఏ. రాజు సగర, దిండి తిరుపతయ్య మరియు కార్యవర్గ సభ్యులందరికీ



ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూమీ అందరి ఐక్యత, సహకారం, సంఘం పట్ల ఉన్న అంకితభావం మన సంఘానికి మరింత బలాన్ని చేకూర్చాయి. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

# పోలవరం ముంపును కప్పిపుచ్చేందుకే కాళేశ్వరంపై విమర్శలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేస్తే భద్రాచలం పట్టణంతో పాటు 44 గ్రామాలు ముంపునకు గురవుతాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. భద్రాచలం ప్రాంతానికి ముంపు ముప్పు కాళేశ్వరం వల్ల కాదని, దిగువన ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావం వల్లనే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కేంద్ర జల సంఘం (సిడబ్ల్యూసి), పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఏ) కూడా అధికారికంగా గుర్తించిన అంశాన్ని మంత్రి ఉత్తమ్ తెలుసుకోవాలని పువ్వాడ సూచించారు. పోలవరం ముంపు సమస్యపై ప్రజల దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పువ్వాడ మండిపడ్డారు. భద్రాచలం వద్ద గోదావరి నది బెడ్ లెవల్ సుమారు 26 మీటర్ల లోతులో ఉండగా, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం కారణంగా అక్కడ ఎప్పుడూ 13.15 మీటర్ల నుంచి 17.72 మీటర్ల వరకు నీటి మట్టం నిల్వ ఉంటుందని, ఇదే భద్రాచలం ప్రాంతంలో ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ పోలవరం ముంపు నివారణకు భద్రాచలం ప్రాంత ప్రజల రక్షణకై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా కనీస సమీక్ష జరపకుండా కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలం పరిసర ప్రాంతాల్లోని 36 గ్రామాల పరిధిలో సుమారు 184 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ముంపు ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి అత్యంత జటిలమైన, ప్రజల జీవనానికి సంబంధించిన సమస్యను పక్కదారి పట్టిస్తూ కాళేశ్వరం



ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యం అని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలవరం బ్యాక్‌వాటర్ ముంపు సమస్యపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి, భద్రాచలం ప్రాంత ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు.

# సింగరేణిలో చోటుచేసుకున్న కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి : ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, నేటి శుభోదయ :**
తెలంగాణ కొంగు బంగారం సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రలను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అడ్డుకున్నారని పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని,ఆయనతో పాటు బీజేపీ నేతలు రాష్ట్ర ఏర్పాటును పలుమార్లు అవహేళన చేస్తూ మాట్లాడారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ సోమవారం సాయంత్రం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితర నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనుల్లో తెలంగాణ 51, కేంద్ర ప్రభుత్వం 49 శాతం వాటాలు కలిగి ఉన్నాయన్నారు.దేశంలోని ఎయిర్ పోర్టులు,ఇతర గనులను ప్రైవేట్ వారికి కట్టబెట్టే కుట్ర జరిగినప్పుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం కొత్తగూడెంలో బీఆర్ఎస్, బొగ్గు గని కార్మిక సంఘం నాయకత్వాన పెద్ద ఎత్తున ధర్నాకు దిగి అడ్డుకున్న సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కార్మికుల పోరాట ఫలితంగానే తాడిచర్ల -2 గనిని సింగరేణికి అప్పగించడం జరిగినది తప్ప కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దాయాదాక్షిణ్యాలపై కాదన్నారు.తెలంగాణ బిడ్డగా సింగరేణి సంస్థ పురోభివృద్ధికి మరింత కృషి చేయాల్సిందిగా కిషన్ రెడ్డిని బొగ్గు శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను పలుమార్లు కలిసి కోరడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు సింగరేణి సంస్థ నష్టాల బాటలో ఉండగా, కేసీఆర్ దానిని 2023 డిసెంబర్ నాటికి 3200 కోట్ల లాభాలతో అప్పగించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ కారుణ్య నియామకాలు చేపట్టి 16000 మంది యువకులకు ఉద్యోగాలిస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్థంలేని కారణాలు చూపి అడ్డుకోవడం శోచనీయమన్నారు.సింగరేణిలో చోటుచేసుకున్న



కుంభకోణాలపై మాజీ మంత్రులు కే.టీ.రామారావు, హరీష్ రావులు కిషన్ రెడ్డికి లేఖలు రాస్తే సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు ఇప్పటివరకు 5 సార్లు వచ్చారని,ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా తిట్ల పురాణంతో కాలం వెళ్లదీసి వెనుదిరిగారని దుయ్యబట్టారు.ముఖ్యమంత్రి తప్పిదాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీయకుండా ప్రధాన ప్రతిపక్షంపై విమర్శలు గుప్పిస్తుండడం తీవ్ర అభ్యంతరకరమని, వారిద్దరూ లోపాయికారి ఒప్పందాలతో ముందుకు సాగుతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.సత్తుపల్లి,కోయగూడెం,శ్రావణపల్లి, కళ్యాణ ఖని తదితర గనులను సింగరేణి సంస్థకు అప్పగించాల్సిందిగా,కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాల్సిందిగా,ఆదాయపు చెల్లింపు నుంచి కార్మికులను విముక్తి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని,కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రచురించిన "రేవంత్ రెడ్డి మా రక్తం ఎంత కావాలో తీసుకో-కాళేశ్వరం నీళ్లను మాత్రం మన పంట పొలాలకి వ్వు"అనే పోస్టర్లను ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు తదితర నాయకులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రాంమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నాగరాజు,లక్కినేని సురేందర్, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ లో అస్తవ్యస్తంగా సర్ కార్యక్రమం -ఎండి ఖలీమ్

**హైదర్ నగర్, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం సర్ కార్యక్రమం ను క్షేత్ర స్థాయిలో నిర్వహించడంలో ఫెయిల్ అయ్యిందని బి ఆర్ ఎస్ పార్టీ హైదర్ నగర్ సీనియర్ నాయకులు మహ్మద్ ఖలీమ్ అన్నారు. మొక్కుబడిగా అప్లికేషన్ ఫామ్ లు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు అని ఆయన అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి లోని నందమూరి నగర్, హైదర్ నగర్, ప్రశాంత్ నగర్, రామ్ నరేశ్ నగర్, మిత్రా హిల్స్ , సంఘ మిత్ర స్కూల్ బి ఎల్ వో లు కొందరు అంకిత



భావం తో పనిచేస్తూ, మరికొందరు బాధ్యత రాహిత్యంగా నిరక్షరాస్యత కలిగిన పేద వర్గాలకి కనీస అవగాహన లేకుండా అప్లికేషన్ ఫామ్ లు చేతిలో పెట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. వారికి రాయడం చదవడం రాదు. ఒక్కో బి ఎల్ వో వద్ద సుమారు గా 500 అప్లికేషన్ ఫామ్ లు మిగిలి ఉన్నాయని సరియైన అవగాహన కల్పించకుండా ప్రభుత్వ అధికారుల పనితీరు వల్ల ఓటు హక్కు కోల్పోతే బాధ్యత ఎవరిది అని హైదర నగర్ ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిష నర్ చాముండేశ్వరి నీ మొహమ్మద్ ఖలీమ్ ప్రశ్నించగా మంగళ వారం రోజు మజీద్ గల్లీ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమంను నిర్వహి స్తామని బి ఎల్ వో కి అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. తన వద్ద ఉన్న కొంతమంది యువకులను సైతం బిఎల్ఓ చేసే పనిని చేసేతందుకు ఆయా ఇండ్లకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇదే అవగాహన కల్పించిన బి ఎల్ ఓ లు అందరూ ఉండినట్లయితే ఈరోజు చాలామంది హోటల్ దగ్గర చేరినటువంటి 500కు పైచిలుకు సార్ ఫారాలను మిగిలి ఉన్నట్లు తాను గుర్తించి అధికారులను వివరణ ఇవ్వాలని అడిగానని తెలిపారు.

# విరాళం అందించిన బిఆర్ ఎస్ నేత ఎస్ కే గౌస్

**వైరా, నేటి శుభోదయ :** టీజీఎంఆర్ఎస్ అండ్ జేసీ బాలికల పాఠశాలకు 10 ఫ్యాన్లు విరాళంవైరా టీజీఎంఆర్ఎస్ అండ్ జేసీ గర్ల్స్-1 పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం.డి. మాహియా తండ్రి, పాఠశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు ఎం.డి. గౌస్ మైనారిటీ విద్యాసంస్థల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థినుల సౌకర్యార్థం పాఠశాలకు 10 ఫ్యాన్లను విరాళంగా సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా






పాఠశాల ప్రిన్సిపల్ డి. సావిత్రి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎం.డి. గౌస్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, వారి సేవాభావాన్ని అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అందించిన ఈ సహకారం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడుతూ, పాఠశాల తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారులకు అవగాహన కార్యక్రమం



**మంథని, నేటి శుభోదయ :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి అద్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రభుత్వ బాలికల పాఠశాల లో స్పోర్ట్స్ నాలెడ్జి ఆన్ వీల్స్ అనే కార్యక్రమం లో భాగంగా విశాల్ బాస్కెట్‌బాల్ కోచ్, రహీం ఫుట్‌బాల్ కోచ్, తిరుపతి స్విమ్మింగ్ కోచ్, రాహుల్ ఫిజియో, అభిషేక్ సీనియర్ ఆటగాడు, వీరూ ప్లేయర్స్ కి వార్మప్ మరియు కూలింగ్ వ్యయమాల పైనా మరియు ప్లేయర్స్ కి గాయాలు కాకుండా ఏ విధంగా వ్యాయామం చేయాలో వివారించారు. ఈ కార్యక్రమంలో ఏ.సురేష్ జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి, కొమురోజు శ్రీనివాస్ పీడీ, జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పీడీ, పిఇటీ లు పాల్గొన్నారు.

# మిమిక్రీ ఆర్టిస్ట్ కొత్తపల్లి కృష్ణారావుకి ఘన సన్మానం

**ఖమ్మం, నేటి శుభోదయ :** మండలి వేంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా 3 వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహా సభలు విజయవాడ లో కేబిఎన్ కళాశాల ఆవరణలోప్రముఖ రచయిత్రి కీర్తిశేషులు యద్దనపూడి సులోచనా రాణి సభా ప్రాంగణం లో 11, 12 తేదీలలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఖమ్మం వికాస వేదిక సాహిత్య సంస్థ అధికార ప్రతినిధి అయిన కవి, రచయిత, మిమిక్రీ కళా కారుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు సమన్వయ కర్త గా వ్యవహరించి " ఇల్లెందుల సరస్వతీ దేవి వేదిక పై కవయిత్రులను సమన్వయ పరచి తన మిమిక్రీ కళా ప్రదర్శన తో మహిళలను చైతన్య పరచే పాటలతో ఆకట్టుకున్నారు.ముగింపు సభలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఆచార్య కె. ఆర్. రజని, వైస్ ఛాన్సలర్, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం, డాక్టర్ రాయపాటి శైలజ, ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ అధ్యక్షురాలు, మండలి బుద్ద ప్రసాద్ ల చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ



కార్యక్రమం లో వికాస వేదిక సాహిత్య సంస్థ కు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ శ్రీనివాస్, బుక్కా సత్యనారాయణ, యడవల్లి శైలజ, తిరునగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా ఇల్లెందుల సరస్వతీ దేవి కవి సమ్మేళనం వేదిక ను పర్యవేక్షించా

# సర్ ఎన్యుమరేషన్ లో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి వారికి అప్పగించి, రసీదు పొందాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచించారు. సోమవారం ఖమ్మం బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో వద్దిరాజు తమ కుటుంబ సభ్యుల సర్ ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా నింపి సంబంధిత బిఎల్ఓ మాగి సావిత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ గురించి బీఎల్ఓ అడిగి తెలుసుకున్నారు. డూప్లికేట్ ఓట్లు, అడ్రస్ దొరకని ఓటర్లు గురించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని తెలుసుకున్నారు. ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ను సద్వినియోగం చేసుకుని, తమ వివరాలతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలు అందజేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో లేదా వివరాల నమోదులో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే, స్థానిక బిఆర్ ఎస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్ లు అందుబాటులో ఉండి సహకారం అందిస్తారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా ఛైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**వైరా, నేటి శుభోదయ :** వైరా రిజర్వాయర్ లాకుల వద్ద సోమవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కుడి, ఎడమ కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించి, ఇప్పుడు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సహకారంతో వైరా నియోజకవర్గ వ్యవసాయాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలను అందించి, కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడం వల్ల వేలాది ఎకరాల్లో పంటల సాగుకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు

## : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, నేటి శుభోదయ :** రోడ్లపై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామాల వరకు మెరుగైన రహదారులను నిర్మిస్తోందని, కాబట్టి వాటిని సురక్షితంగా ఉంచడం, రోడ్డు దెబ్బతినకుండా చూసుకోవడం అందరి బాధ్యతని అన్నారు.వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ అమర్చడం సాధారణమే అయినప్పటికీ,పొలాల వద్ద పనులు ముగిసిన తర్వాత కేజ్ వీల్స్ తొలగించిసాధారణ టైర్లు వేసుకోవాలి. లేదా రోడ్లకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు.వ్యవసాయ పనులకు ఉపయగించే కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామ శివారులో కాకర్లపల్లి నుండి రుద్రాక్షపల్లి మధ్య గల ఆర్ అండ్ బి రోడ్డులో రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు నడుపుతున్నారని, వాటితోనే రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులైన సారా కృష్ణ, పమ్మి కృష్ణయ్య, గుత్తి ముత్యాలరావు, బోసి కొర్రాజులు పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, రైతులు, ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. ఎవరైనాని బంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినా లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే డయల్ –100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి



చేశారు. అదేవిధంగా ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

# జూలై 17 నుండి దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం

**ఖమ్మం, నేటి శుభోదయ :** జూలై 17 వ తేదీన రవి కర్కాటక రాశిలో ప్రవేశించటం వలన దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభమౌతుందని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. ఆరోజు పగలు గం. 11.53 ని. లకు రవి మిథున రాశి నుండి కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడని ఆయన పేర్కొన్నారు. రవి జూలై 17 నుండి ఆగస్టు 16 వరకు కర్కాటక రాశిలో సంచరించుట వలన వృషభ, కన్య, తుల, కుంభరాశుల జాతకులకు శుభ ఫలితములు కలుగుతాయని ఆయన స్పష్టం చేశారు.గోచారారీత్యా రవి జన్మరాశి నుండి 3,6,10,11 స్థానాలలో సంచరించినప్పుడు మంచి ఫలితాలు ఇస్తాడని ఆయన తెలిపారు. దక్షిణాయనం జూలై 17 నుంచి 2027 జనవరి 13 వ తేదీ వరకు ఉంటుందని సూర్యనారాయణ తెలియజేసారు.


# అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలి

## : కలెక్టర్ దివాకర టిఎస్ కి బిఆర్ ఎస్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 58వ డివిజన్ లో చేపడుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో సోమవారం ఆయా పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కి వినతి పత్రం సమర్పించారు. బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం టౌన్ మాజీ ఈసీ మెంబర్, డివిజన్ ఇంచార్జ్ ఆరెంపల వీరభద్రం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ని కలిసి 58వ డివిజన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. రాపర్తి నగర్లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది అని కలెక్టర్ కి వివరించారు. ఖాళీ స్థలలో సర్కారు చెట్లు, సర్కారు తుమ్మలు, పందులు ఏర్పరచుకున్న మరుగు స్థావరాలు, పందుల, కుక్కల దోమల స్వైర విహారం చేస్తున్నాయి అని తెలిపారు. ఖాళీ ప్లాట్లలో చెత్త చెదారం, పందులు చనిపోయి దుర్వాసన వస్తున్న పట్టించుకోని పరిస్థితి నెలకొంది అని తెలిపారు. మున్సిపల్ వ్యవస్థ ఏర్పాటు లో డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం అని తెలిపారు. 58వ డివిజన్లలో రోడ్ నెంబర్ 12లో గల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వివరించారు. తక్షణమే డ్రైనేజ్ వ్యవస్థను అందించి, మురుగునీటి బెడద తప్పించి, ఖాళీ ప్లాట్లలో పెరిగి నటువంటి చెట్లు చెత్త చెదరాన్ని తొలగించి, దోమల కుక్కల పందుల బెడద నుండి ఇక్కడ నివసిస్తున్నటువంటి ఈ డివిజన్ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా వీరభద్రం కలెక్టర్ ను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న తరుణంలో ఏనాడు కూడా ఇంత అద్వానంగా లేదని గుర్తు చేశారు. అదే విధంగా రాపర్తి నగర్– 2 బైపాస్ మెయిన్ రోడ్డు డ్రైనేజీ ఆరు నెలలు అవుతున్న నత్తనడకలో నడుస్తున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి అధికారులది అని తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ పనులు, పట్టించుకోని అధికార పార్టీ నిత్యం రద్దీగా ఉండే ఈ బైపాస్ రోడ్డులో ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు చుట్టూ నాలుగు డివిజన్లతో లింక్ అయి ఉన్న రాపర్తి నగర్ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, అదే విధంగా రాపర్తి నగర్ 2 సెంటర్ లో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ని ఓపెన్ చేయాలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి సోమయ్య, డివిజన్ మాజీ సెక్రెటరీ మాదిరాజు శ్రీనివాస్, డివిజన్ నాయకులు సుంచు రాజేష్, వివి చారి, మట్టే రఘు, డివిజన్ మహిళా నాయకురాలు కూరపాటి విజయ, చింతమల్ల బాబురావు, మారపంగు వీరస్వామి తదితర డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొని డివిజన్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం అందజేశారు.

# నంద్ కిశోర్ గోయెంకా మృతి పట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం



**ఖమ్మం, నేటి శుభోదయ :** జీ నెట్ వర్క్,ఎస్సెల్ గ్రూప్ సంస్థల ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సుభాష్ చంద్ర తండ్రి నంద్ కిశోర్ గోయెంకా మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.గోయెంకా తన 96 ఏళ్ల సుదీర్ఘ జీవితంలో చూపిన విలువలు, కుటుంబానికి అందించిన మార్గనిర్దేశం, సమాజంలో ఆయనకున్న గౌరవం ఎప్పటికీ నిలిచిపోతాయని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్వర్గీయ నంద్ కిశోర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థిస్తూ సుభాష్ చంద్ర,ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎల్,ని,నో ప్రభావంతో నష్టపోతున్న రైతులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలి : దొండపాటి



**కొణిజర్ల, నేటి శుభోదయ :** ఎల్,ని,నో, ప్రభావం నుండి పంటలకు ప్రభుత్వాల ప్రోత్సాహం ద్వారా రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం కింద,ఎకరానికి 8000 రూపాయలు ఇచ్చి వ్యవసాయంలో రైతులు నిలబడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం కొణిజర్ల మండల రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన రైతుల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించి చట్టబద్ధంగా ఏర్పాటు చేయటం ద్వారా వ్యవసాయ రంగం బలోపేతం కాగలదని వారు పేర్కొన్నారు. ఈ దేశానికి అన్నం పెట్టే రైతు ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పాలకులకు ఎంతైనా అవసరం ఉందని వారు గుర్తు చేశారు. ఇప్పటికే అతి తక్కువ వర్షాలకు విత్తనాలు వేసి నా,పంటలు 30 శాతం మొలకెత్తిన మొక్కలను కాపాడుకోవడానికి వర్షాలు లేకపోవడంతో నీటి వనరులు అవకాశాలు అందుబాటులోకి రాకపోవటం రైతులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని నష్టపోయిన పంటలకు పంటల భీమా పథకం ద్వారా పంట నష్టపరి హారం రైతులకు అందించాలని వారు ప్రభుత్వాలను వారు కోరారు. పంట సాగు కు,సరి పడా అన్ని రకాల విత్తనాలు అందుబాటులో రైతులకు ఉంచాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయతొ, కాలం గడపకుండా తక్షణ చర్యలకు సిద్ధం కావాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వ్యవసాయం బాగుంటేనే ఈ దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, రైతులు రైతును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ప్రభుత్వ పాలకులు మీద ఉందని వారు గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే పని చేయటం మానేసి ప్రచారమే ప్రాణపాయంగా ప్రభుత్వాలు కొనసాగిస్తూ కోట్ల రూపాయ లను వృధాగా ఖర్చు చేస్తూ కాలం గడిపేసే ప్రభుత్వ పాలకుల ఆలోచనలు సరైంది కాదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు దేరంగుల లక్ష్మయ్య, తమ్మిశెట్టి ఉపేందర్, పుట్టా సత్యనారాయణ, చింతల ఆదినారాయణ, అడపా కృష్ణయ్య, దొబ్బన పోయిన శేషయ్య, ఎర్ర కేశవులు, తాతా బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి కి కొణిజర్ల తాసిల్దార్ అరుణ ద్వారా సాగునీరు, లేక ఎల్,ని,నో ప్రభావానికి పంటలు నష్టపోయి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రోత్సాహ కంగా ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రకటించాలని కోరారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమ ర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసు కోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికా రులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ





**వైరా, నేటి శుభోదయ :**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఎంతో కీలకమైన కార్యక్రమమని అన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. పాఠశాల విద్యార్థులందరూ ప్రభుత్వ సూచనల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా, చైతన్యవంతంగా ఎదిగి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహాసభలలో కవి లెనిన్ శ్రీనివాస్ కు ఘన సత్కారం





**ఖమ్మం, నేటి శుభోదయ :**
విజయవాడలో గత రెండు రోజులుగా 2026 జూలై 11 12 శని ఆదివారాలలో కొత్తపేట కె.బి.ఎన్ కళాశాలలో అత్యంత వైభవంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా మూడవ ప్రపంచ రచయిత్రుల మహాసభలు జరిగాయి ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి సభా ప్రాంగణ వేదికలలో అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించబ డ్డాయి మూడవ వేదిక ఇల్లందుల సరస్వతి దేవి కవి సమ్మేళన వేదికకు ఈ రెండు రోజుల కార్యక్రమ కన్వీనర్ గా మహాసభల కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శిగా సేవలందించిన ప్రజాకవి లెనిన్ శ్రీనివాసును రెండవ రోజైన ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు సభలో సభాధ్యక్షులుగా మాజీ రాజ్యసభ సభ్యులు పద్మ భూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన వైస్ చాన్సులర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ఆచార్య కె ఆర్ రజనీ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ డాక్టర్ రాయపాటి శైలజ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మక మరియు సంస్కృతి సమితి బోయపాటి తేజస్విని శాసనసభ్యులు అవనిగడ్డ డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ డాక్టర్ గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జీవి పూర్ణచంద్ కేబీఎన్ కళాశాల యాజమాన్యం డాక్టర్ వి నారాయణరావు నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు తేళ్ల అరుణ మహాసభల నిర్వహణ కమిటీ బాధ్యురాలు కరెడ్ల సుశీల మొదలగు ప్రముఖుల చేతుల మీదుగా వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సాహితీ సేవలకు ప్రశంసిస్తూ ఘనంగా సత్కరిం చారు.ఇంకా ఈ సభలో సమన్వయ కమిటీగా బాధ్యతలు నిర్వ హించిన వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిరునగరి శ్రీనివాసరావు సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడవల్లి శైలజ లను సభ సత్కరించింది ఈ సందర్భంగా ఈ సందర్భంగా సాహిత్యంలో విశేష సేవలు అందిస్తున్నందుకు వీరిని సాహితీ ప్రముఖులు ప్రశంసించి అభినందనలు తెలియజేశారు.

# సింగరేణికి 'తాడిచెర్ల' నలుదిశలా హర్షాతిరేకాలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** దక్షిణ భారతదేశానికి వెలుగులు పంచే సింగరేణి కాలరీస్ సంస్థకు తాడిచెర్ల బొగ్గు గనిని కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సింగరేణి కార్మికుల పక్షాన నిలిచి, బొగ్గు గనిని కేటాయించిన ఈ శుభ పరిణామం అనంతరం తొలిసారిగా ఖమ్మం గడ్డపై అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ అగ్రనేతలకు జిల్లా ప్రజానీకం, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. సోమవారం జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ, ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితర హేమాహేమీలకు జిల్లావ్యాప్తంగా అపూర్వ, ఘన స్వాగతం లభించింది.నాయకుల రాకతో కూసుమంచి మండలం నాయకుని గూడెం టోల్ ప్లాజా వద్ద పండుగ వాతావరణం నెలకొంది. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు అగ్రనేతలకు ఘనంగా స్వాగతం పలికారు. పూల మాలలు,శాలువాలతో వారిని సత్కరించి తమ అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పాహార విందులో నేతలు, కార్యకర్తలు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అక్కడినుంచి భారీ కాన్వాయ్‌తో ముందుకు సాగిన అగ్రనేతలకు ఖమ్మం నగర లో పార్టీ అభిమానులు పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. అక్కడినుండి వైరా చేరుకున్న నేతలకు డప్పుల దరువులు, కోలాటాల నడుమ సాంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం లభించింది. తల్లాడలో అయితే నాయకుల రాకను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు అంబరాన్నంటేలా చేశారు. పూలమాలలతో నేతలను ముంచెత్తారు. అగ్రనేతల రాకతో అడుగడుగునా కనిపించిన ఈ ఉత్సాహం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీజేపీ శ్రేణుల్లో



సరికొత్త జోష్‌ను నింపింది.పండుగలా సాగిన ఈ స్వాగత కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ముల్కం కొమరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, రాష్ట్ర కార్యదర్శి బద్ద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావు, అంజి రెడ్డి, విశేషంగా పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, సన్నీ ఉదయ ప్రతాప్, గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్, నంబూరి రామలింగేశ్వర రావు, గుత్తా వెంకటేశ్వర్లు, దొంగలు సత్యనారాయణ, మండడపు సుబ్బారావు, నున్న రవికుమార్ , గెంటేల విద్యా సాగర్, వీరవెల్లి రాజేష్, ఇవి రమేష్, నాయుడు రాఘవరావు,మేకల నాగేందర్,బండారు నరేష్ రవి రాథోడ్, నకిర కంటి వీరభద్రం, వీరం రాజు, కందుల శ్రీకృష్ణ, మంద సరస్వతి, విజయ రెడ్డి , శ్రీలక్ష్మి ,తదితర ముఖ్య నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ మహా స్వాగత వేడుకలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620